


# ట్విన్ టవర్స్ (9/11) ట్రూత్

## (అమెరికన్ టవర్స్ ప్రమాదంలో వాస్తవ రహస్యం)


రచయిత : ధన్వంతరి M.Sc

(Degree College Lecturer)



www.ravanabrahmadravidabrahmanasangham.org



# ట్విన్ టవర్స్ (9/11) ట్రూత్

## (అమెరికన్ టవర్స్ ప్రమాదంలో వాస్తవ రహస్యం)


<u>రచయిత</u>

**ధన్వంతరి** M.Sc

రావణబ్రహ్మ ద్రావిడ బ్రాహ్మణ సంఘం సభ్యుడు

శ్రీకాకుళం జిల్లా






<u>ప్రచురించిన వారు</u>

**రావణబ్రహ్మ ద్రావిడ బ్రాహ్మణ సంఘం**

(Regd.No.: 309/2015)

త్రైత శకము–38  ప్రథమ ముద్రణ : జూలై –2016

ప్రతులు : 1000  **వెల : 40 /-**

## ఇందూ జ్ఞానవేదిక ప్రచురణలు

01) త్రైత సిద్ధాంత భగవద్గీత.
02) ఆధ్యాత్మిక ప్రశ్నలు-జవాబులు.
03) ధర్మము-అధర్మము.
04) ఇందుత్వమును కాపాడుదాం.
05) యజ్ఞములు (నిజమా-అబద్ధమా?).
06) దయ్యాల-భూతాల యదార్థసంఘటనలు.
07) సత్యాన్వేషి కథ.
08) మంత్రము-మహిమ (నిజమా-అబద్ధమా?).
09) శ్రీకృష్ణుడు దేవుడా! భగవంతుడా!!
10) గీతా పరిచయము (తె/ఇ).
11) కలియుగము (ఎప్పటికీ యుగాంతము కాదు).
12) జనన మరణ సిద్ధాంతము.
13) మరణ రహస్యము.
14) పునర్జన్మ రహస్యము.
15) త్రైతాకార రహస్యము (త్రైతాకార బెర్ముడా).
16) కథల జ్ఞానము.
17) సామెతల జ్ఞానము.
18) పొడుపు కథల జ్ఞానము.
19) తత్త్వముల జ్ఞానము.
20) తిట్ల జ్ఞానము-దీవెనల అజ్ఞానము.
21) గీతం-గీత (పాటల జ్ఞానము).
22) తత్త్వార్థ బొమ్మల జ్ఞానము.
23) దేవాలయ రహస్యములు (తె/ఇ/క).
24) ఇందూ సాంప్రదాయములు.
25) మన పండుగలు (ఎలా చేయాలో తెలుసా?).
26) జ్యోతిష్యశాస్త్రము (శాస్త్రమా-అశాస్త్రమా?).
27) తల్లి తండ్రి.
28) గురు ప్రార్థనామంజరి.
29) త్రైతారాధన.
30) సమాధి.
31) ప్రబోధ.
32) సుబోధ.
33) ప్రసిద్ధి బోధ.
34) సుప్రసిద్ధి బోధ.
35) సిలువ దేవుడా?
36) దేవుని గుర్తు-963.
37) మతము-పథము.
38) ఇందువు క్రైస్తవుడా?
39) ఆత్మలింగార్థము.
40) నాస్తికులు-ఆస్తికులు.
41) గుత్తా.
42) ప్రబోధ తరంగాలు.
43) త్రైత సిద్ధాంతము.
44) రూపము మారిన గీత.
45) ద్రావిడ బ్రాహ్మణ.
46) తీర్పు.
47) కర్మ పత్రము.
48) ప్రవక్తలు ఎవరు?
49) ధర్మశాస్త్రము ఏది?
50) వార్తకుడు-వర్తకుడు.
51) దేవుని చిహ్నము.
52) ఏది నిజమైన జ్ఞానము?
53) నిగూఢ తత్త్వార్థ బోధిని.
54) ప్రబోధానందం నాటికలు.
55) మత మార్పిడి దైవద్రోహము.
56) మతాతీత దేవుని మార్గము.
57) హేతువాదము-ప్రతివాదము.
58) నీకు నా లేఖ.
59) జీహాద్ అంటే యుద్ధమా?
60) త్రైతశక పంచాంగము.

“ఇందూ జ్ఞానవేదిక” ప్రచురణలు

61) త్రైత సిద్ధాంత ఆధ్యాత్మిక ఘంటు.
62) దేవుని జ్ఞానము కబ్జా అయ్యింది.
63) అజ్ఞానములో ఉగ్రవాద బీజాలు.
64) మరణము తర్వాత జీవితము.
65) ఏ మతములో ఎంత మతద్వేషము?
66) హిందూ మతములో సిద్ధాంతకర్తలు.
67) మూడు గ్రంథములు, ఇద్దరు గురువులు.
68) ప్రతిమ × విగ్రహ-దైవము × దైయ్యము.
69) స్వర్గము ఇంద్రలోకమా!-నరకము యమరాజ్యమా!!
70) ఒక మాట మూడు గ్రంథములు.
71) లు అంటే ఏమిటి? (తెలుగు)
72) ఆదిత్య.
73) చెట్టుముందా! విత్తుముందా?
74) ఒక్కడే ఇద్దరు.
75) ఏసు చనిపోయాడా? చంపబడ్డాడా?
76) దేవుని రాకకు ఇది సమయము కాదా!
77) సాయిబాబా దేవుడా! కాదా?
78) విశ్వ విద్యాలయము
**79) ప్రథమ దైవగ్రంథము భగవద్గీత.**
**80) మధ్యమ దైవగ్రంథములో జ్ఞానవాక్యములు.**
**81) అంతిమ దైవగ్రంథములో జ్ఞానవాక్యములు.**
**82) అంతిమ దైవగ్రంథములో జ్ఞానవాక్యములు (రెండవ భాగము)**

**భాషలో పాండిత్యమును వదలి**

**భావములో పాండిత్యమును చూచువాడు**

**నిజమైన జ్ఞాని**

# ఇతర సంఘముల ప్రచురణలు

## ఖుదా ఇస్లామిక్ స్పిరిచ్చువల్ సొసైటీ

1. అంతిమ దైవగ్రంథములో జ్ఞానవాక్యములు. 2. ఖుర్ఆన్‌లో ఆణిముత్యాలు.
3. అంతిమ దైవగ్రంథములో అర్థాలు-అపార్థాలు. 4. జకాత్ (ఆర్థిక సేవ).
5. అంతిమ దైవగ్రంథములో జ్ఞాన రత్నాలు. 6. షరియతా-జ్ఞానమా.
7. అజ్ఞానములో ఉగ్రవాద బీజాలు. 8. ఖుదా-అల్లాహ్. 9. రెక్కల గుఱ్ఱము.
10. చంద్రుడు-నక్షత్రము.

## సువార్త క్రైస్తవ సంఘం

1. సువార్త బైబిలు. 2. దేవుని మార్గము-మన ప్రయాణము.
3. మత్తయి సువార్త మర్మాలు. 4. మతాలన్నిటికి ప్రాథమిక జ్ఞానము.
5. మత ధిక్కారము కాదు-సత్యగ్రాహితము. 6. పాప క్షమాపణ ఎలా కలదు?
7. ముందు చూపు.

## రావణ బ్రహ్మ ద్రావిడ బ్రాహ్మణ సంఘం

1. త్రైత సిద్ధాంత పరిశీలన
2. త్రైత సిద్ధాంతం సూపర్ సైన్స్
3. కాలజ్ఞానములో ఆనంద గురువు.
4. అంతర్ ధన శతకము (జ్ఞాన ధన శతకము)
5. బెర్ముడా ట్రయాంగిల్-సైంటిస్ట్‌లకు సవాల్
6. ట్విన్ టవర్స్ (9/11) ట్రూత్

## ద్రావిడ శ్రేష్ఠి సంఘం

1. సంఖ్య లో అంఖ్య

## యోగీశ్వరుల వారి సంచలనాత్మక త్రిమత ఆధ్యాత్మిక ప్రసంగములు



***DVD'S***

01. సంతకము.
02. సాంప్రదాయము.
03. త్రైతశకము.
04. కోడిపుంజు-పాదరసము.
05. యుగము-యోగము.
06. నైజం-సహజం.
07. ఆత్మకు వెంట్రుక గుర్తు.
08. పైత్యం-సైత్యం.
09. శైవము-వైష్ణవము.
10. ఇందూ మహాసముద్రము.
11. సృష్ఠి-సృష్ఠికర్త.
12. కాయ-పండు-కాయ.
13. జ్ఞానము-విజ్ఞానము.
14. వార-మాస-వత్సర.
15. సేకూవలి-కూలిసేవా.
16. ధర్మము-అధర్మము.
17. ఏక్‌నిరంజన్-అలక్‌నిరంజన్.
18. గురువులేని విద్య గ్రుడ్డివిద్య.
19. బట్టతల.
20. భగవంతుడు.
21. ద్రావిడులు-ఆర్యులు.
22. ప్రభువు-ప్రభుత్వం.
23. భూతం-మహాభూతం.
24. ప్రభు-ప్రజ.
25. యాదవ్.
26. పుస్తకము-గ్రంథము.
27. వెలుగుబంటు.
28. ప్రకృతి-వికృతి.
29. మాట-మందు.
30. ఏకత-ఏకాగ్రత.
31. హరికాలు-హరచేయి.
32. పుట్టగోసి-మొలత్రాడు.
33. 1 2 3 గురుపౌర్ణమి.
34. చమత్కార ఆత్మ.
35. క్షమించరాని పాపము.
36. మాయకుడు-అమాయకుడు.
37. మరణము-శరీరము.
38. ఎదమీదముద్ర-తల్లి తండ్రి గుర్తు.
39. ద్వితీయుడు-అద్వితీయుడు.
40. బయటి సమాజం-
లోపలి సమాజం.
41. సేవా శాతము.
42. ప్రపంచ శ్రద్ధ-పరమాత్మ శ్రద్ధ.
43. శ్రీకృష్ణాష్టమి.
44. దేవుని జ్ఞానము-
మాయ మహత్యము
45. తల్లి తండ్రి.
46. తల్లి తండ్రి-గురువు దైవము.
47. సమాధి.
48. మతము-పథము.
49. కలియుగము.
50. దివ్యఖురాన్-హదీసు.
51. పుట్టుట-గిట్టుట.
52. తల్లి.
53. గోరు-గురు.
54. కర్మ మర్మము.
55. ఆత్మ.

DVD'S

56. తాత.
57. గురుపౌర్ణమి.
58. ఇందువు-హిందువు.
59. శ్రీకృష్ణజన్మ మధుర.
60. ఆత్మపని.
61. కర్మ లేని కృష్ణుడు-
కర్మ ఉన్న కృష్ణుడు.
62. త్రైత సిద్ధాంతము.
63. సహజ మరణం-
తాత్కాలిక మరణం.
64. స్త్రీ-పు / లింగము.
65. దేశం మోసం-దేహం మోహం.
66. యోగీశ్వరుల జన్మదిన సందేశము.
67. జీర్ణ+ఆశయము.
68. మేఘం ఒకభూతం-
రోగం ఒకభూతం.
69. దేవునికి మతమున్నదా?
70. ఇచ్ఛాధీన కార్యములు-
అనిచ్ఛాధీన కార్యములు.
71. ఏది ధర్మము?
72. అధర్మ ఆరాధనలు.
73. మూడు పుట్టుకలు-రెండు జాగాలు.
74. పుట్టినరోజు ఎవ్వరికీ రాదు.
75. నిదర్శ - నిరూప.
76. నటించే ఆత్మ.
77. సంచిత కర్మ.
78. గురువు ఎవరు?
79. శ్రీకృష్ణుడు ఎవరు?
80. సుఖము-ఆనందము.
81. టక్కుటమారా, ఇంద్రజాల
మహేంద్రజాల, గజకర్ణ, గోకర్ణ.
82. భయం.
83. దశ-దిశలు.
84. ఆడించే ఆత్మ.
85. స్వార్థ రాజకీయం (స్వ+అర్థ రాజకీయం)
86. మూడు నిర్మాణాలు-ఒక పరిశుభ్రత.
87. ఏది శాస్త్రము?
88. తెలుగులో మూడు-ఆరు-తొమ్మిది.
89. 6-3=6.
90. గుర్తింపబడనివాడు గురువు.
91. జ్ఞానము దగ్గర జాగ్రత్త!
92. చంద్రాకారము (బట్టతల).
93. మతములలో పవిత్రయుద్ధము.
94. మూడు గ్రంథములు.
95. ఏడు ఆకాశములు.
96. దైవగ్రంథము
97. జ్ఞానము కబ్జా అయ్యింది!
98. భక్తి-భయము.
99. జ్ఞానశక్తి.
100. కాలజ్ఞాన వాక్యములు.
101. అర్థము-అపార్థము.
102. తోలేవాడు.
103. గురు చిహ్నం.
104. భక్తి-శ్రద్ధలు.
105. దేవుడు ఇద్దరా! ఒక్కరా!!
106. పురుషోత్తమ.
107. మతద్వేషము.
108. నీ వెనుక వాడు.
109. గ్రంథము - బోధ.
110. ఆట - దోబూచులాట.
111. ప్రజలు - మానవులు.
112. ఆస్తి - దోస్తి.
113. దంతము-అంతము.
114. మాయ మర్మము- ఆత్మ ధర్మము
115. ఆధ్యాత్మిక ప్రశ్నలు - జవాబులు.

## ఇందూ జ్ఞానవేదిక ఆధ్యాత్మిక ప్రచురణలు లభించు చిరునామా

## ప్రబోధాశ్రమము (శ్రీకృష్ణమందిరము)

చిన్నపొడమల (గ్రా), తాడిపత్రి (మం), అనంతపురం (జిల్లా) A.P.
Cell : 98665 12667, 99516 75081, 94903 63038.

**ఇందూ జ్ఞానవేదిక శాఖ**
అనంతపురము టౌన్, A.P.
Cell : 97059 59390, 99855 80099

**కె.లక్ష్మీనారాయణాచారి** (ప్రెసిడెంట్)
మార్కెట్‌స్ట్రీట్, ధర్మవరం,
అనంతపురం (జిల్లా),
Cell : 94405 56968,
92900 12413, 94406 01136.

**బి. ఆదిశేషయ్య** (టీచర్) (ప్రెసిడెంట్)
గుత్తి, అనంతపురం జిల్లా
Cell : 9491362448, 7382986963.

**పి. ఆదినారాయణ** (ప్ర.సభ్యుడు)
ముద్దిరెడ్డి పల్లి (గ్రా॥), అనంతపురం (జిల్లా).
Cell : 9440745800, 7259851861.

**ఎ. నాగేంద్ర** (ప్రెసిడెంట్)
క్రొత్త చెరువు (గ్రా,మం)
అనంతపురం జిల్లా. Cell:9493622669
9959316410, 9949995090.

**టి.వి. రమణ** (ప్రెసిడెంట్)
ముదిగుబ్బ (గ్రా) అనంతపురం జిల్లా
Cell : 9440980036, 07406039453.

**పి. నాగయ్య** (ప్ర.సభ్యుడు)
వీకర్ సెక్షన్ కాలనీ, కర్నూలు టౌన్
Cell : 9440244598, 9849303902

**ఇందూ జ్ఞానవేదిక** (Head Office)
చైతన్యపురి,దిల్‌సుఖ్‌నగర్, హైదరాబాద్,
తెలంగాణ రాష్ట్రం, Cell:94910 40963,
90329 63963, 98485 90172.

**కె.వెంకటేశ్వర్లు** (ప్ర.సభ్యుడు)
నందికొట్కూరు, కర్నూలు జిల్లా
Cell : 9440047256, 9701956599

**కె.అశోక్‌బాబు** (టీచర్) (ప్రెసిడెంట్)
రామాపురం (గ్రా), వి.కోట (మం).
చిత్తూరు జిల్లా. Cell : 9440305700

**వి. రామక్రిష్ణన్** (వైస్ ప్రెసిడెంట్)
కుప్పం, చిత్తూరు జిల్లా.
Cell : 96527 55110

**డి. బాలాజీ** (వైస్ ప్రెసిడెంట్)
బంగారు పాళ్యం (గ్రా), చిత్తూరు జిల్లా.
Cell : 9985483241, 7396077408.

**బాలం లక్ష్మీనరసింహులు** (ప్రెసిడెంట్)
మదనపల్లి, చిత్తూరు జిల్లా.
Cell : 9440825533, 8519938999.

**చెన్న ఆంజనేయులు** (కరెస్పాండెంట్)
జ్ఞానోదయ హైస్కూల్, ఇటిక్యాల,
రాయికల్ మం॥, కరీంనగర్ (జిల్లా)
Cell : 95507 97782, 95538 30871

**P.M.H నాయుడు**
కొలిమిగుండ్ల , కర్నూలు (జిల్లా)
Cell : 9440490963

**P. రామకృష్ణారెడ్డి**
కొలిమిగుండ్ల , కర్నూలు (జిల్లా)
Cell : 9666202963

**శ్రీ ప్రబోధ క్లీనిక్**
**U. జనార్ధన్** (R.M.P)
ఆటోనగర్, బస్టాండు రోడ్
కోయిలకుంట్ల (మం), కర్నూలు (జిల్లా)
Cell : 9491851911

**డా॥యం. వెంకటేశ్వర రావు (ప్రెసిడెంట్)**
MD (acu)
శాంతినగర్, నెల్లూరు జిల్లా.
Cell : 9440615064, 9246770277.

**అనమల మహేశ్వర్ (ప్రెసిడెంట్)**
చవటపాల్యం (గ్రా), గూడూరు, నెల్లూరు జిల్లా.
Cell : 9494631664, 9490809181, 8106065300.

**రౌతు శ్రీనివాసరావు (ప్రెసిడెంట్)**
ఏటుకూరు రోడ్, దర్గామాన్యం,
గుంటూరు జిల్లా.
Cell : 9948014366, 9052870853

**ఘడియం. పెద్దరెడ్డి (ప్ర.సభ్యుడు)**
నరసరావుపేట, గుంటూరు జిల్లా
Cell : 9989204097, 9849555738

**నర్రా శ్రీనివాస్ రెడ్డి**
కంభం (మం), ప్రకాశం జిల్లా.
Cell : 9849883261, 8142853311,
8187084516.

**తలారి గంగాధర్**
గుడిపాటి గడ్డ, నంద్యాల టౌన్
Cell: 9491846282, 7671963963

**Y. రవిశేఖర్ రెడ్డి**
పెద్దకొట్టాల (గ్రా), నంద్యాల (మం)
కర్నూలు (జిల్లా)
Cell : 9440420240, 9885385215

**టి. ఉదయకుమార్ (ప్రెసిడెంట్)**
భీమవరం వన్‌టౌన్, పశ్చిమ.గో.జిల్లా
Cell : 99482 75984, 73864 33834.

**ఇందూ జ్ఞానవేదిక శాఖ**
విశాఖపట్టణము, ఆంధ్రప్రదేశ్ రాష్ట్రం.
Cell : 76749 79663, 94400 42763,
89777 13666, 92478 26253.

**ఎన్.బి. నాయక్ (ప్ర.సభ్యుడు)**
పెదమడక, అగనంపూడి,
విశాఖపట్నం (జిల్లా), Cell : 73964 92239,
92483 15309, 73862 12589.

**వి.సి.వర్మ (గురూజీ) ఆనందాశ్రమము**
మజ్జివలస (గ్రా, పోస్టు), భీమిలి
(మం), విశాఖపట్నం (జిల్లా).
Cell : 94415 67394, 9502 172711.

**వి. శంకర రావు (టీచర్) (ప్రెసిడెంట్)**
అశోక్‌నగర్, విజయనగరము (జిల్లా).
Cell : 9703534224, 9491785963.

**తులసీ రావు**
Opp. T.T.D కళ్యాణమండపం,
విజయనగరము (జిల్లా).
Cell : 9441878096, 9030089206.

**యస్. అనిల్‌కుమార్**
కాకినాడ టౌన్, తూర్పు గోదావరి జిల్లా
Cell:9866195252,
9640526520, 7396038888

**బండారు సత్యనారాయణ**
మామిడి కుదురు (మం),
తూ.గోదావరి జిల్లా, Cell:95535 07141,
84669 20419, 94902 95577

**ఎన్.వి. రామకృష్ణ** (ప్ర.సభ్యుడు)
బొద్దాం (గ్రా), రాజాం (మం),
శ్రీకాకుళం (జిల్లా).
Cell : 9494248963, 9959779187.

**ఇందూ జ్ఞానవేదిక శాఖ**
మల్లిగాం (గ్రా), కొత్తపేట్ (పో),
రాయగడ (జి), ఒడిశా (రాష్ట్రం)
09437527499, 09437527470, 09437975781

**షఫీ షేక్** (Vice President, K.I.S.S)
చెన్నై, తమిళనాడు రాష్ట్రం.
Ph:09445554354.

**షేక్ ఇబ్రహీం** (K.I.S.S Member)
కర్నూల్ టౌన్, ఆం.ప్ర. Ph:70950 08369

**యం. అల్లీపీర్** (K.I.S.S Member)
మడకశిరా, అనంతపురం జిల్లా, ఆం.ప్ర.
Cell : 89780 58081

**షేక్ అమీర్ అలీ** (President, K.I.S.S)
నల్గొండ జిల్లా, తెలంగాణ రాష్ట్రం.
Cell : 9505989898, 9505768181

**యం. జైరాంనాయక్**
పద్మావతి కాలనీ,
మహబూబ్‌నగర్ టౌన్.
Cell :70321 74830, 90009 16419

**ఇందూ జ్ఞానవేదిక శాఖ**
కొత్తకోట (మం), మహబూబ్‌నగర్ (జిల్లా).
Cell : 87905 58815,
9440655409, 9701261165.

**యం. మురళి**
జడ్చర్ల, మహబూబ్‌నగర్ జిల్లా.
Cell : 97057 16469

**పోటు వెంకటేశ్వర్లు (గురూజీ)** (ప్రెసిడెంట్)
హుజూర్‌నగర్, నల్గొండ జిల్లా.
Cell : 9848574803, 9866423853.

**బి. దేవేందర్**
సీతానగర్, భువనగిరి టౌన్,
నల్గొండ జిల్లా. Cell : 7680065963
9704885964, 9848741703.

**ఇ. శ్రీనాథ్ శ్రేష్ఠి**
గణేష్ స్ట్రీట్, జనగాం, వరంగల్ జిల్లా.
Cell : 9573552963, 8096958359.

**ఎ. రాఘవేంద్ర శ్రేష్ఠి**
శ్రీకృష్ణా ఫార్మా, కాలేజీ రోడ్,
హోస్పేట, బళ్ళారి జిల్లా,
కర్ణాటక రాష్ట్రం.
Cell : 097318 16452, 096111 33635.

**A.V. LAKSHMI NARAYANA**
San Antonio, TEXAS, U.S.A
+1(210) 714 9696, +1(210) 527 3436

**K.SIVA KRISHNA**
Atlanta, GEORGIA, U.S.A
+1(404) 551 3297, +1(470) 658 7635

# యోగీశ్వరుల వారి రచనల సారాంశము

1) త్రైత సిద్ధాంత గ్రంథములలో అక్షర సముదాయమే, ఆత్మ సమాచారమై ఉన్నది.
త్రైత సిద్ధాంత గ్రంథములలో క్షయ అక్షయ సమాచారము,
పరమాత్మ సమాచారము ఉన్నది.

2) త్రైత సిద్ధాంత సంబంధ గ్రంథములను భౌతికముగా వ్రాసినది యోగీశ్వర్లు.
త్రైత సిద్ధాంత అనుబంధ గ్రంథములలో అభౌతికముగా యోగశక్తి ఉన్నది.

3) త్రైత సిద్ధాంతము ఇందూ (హిందూ) ధర్మములలో విప్లవాత్మకమైనది.
త్రైత సిద్ధాంత గ్రంథములలోని జ్ఞానము సంచలనాత్మకమైనది, చదివి చూడండి.

4) త్రైత సిద్ధాంతము లోకములో అన్నిటికంటే గొప్పది. త్రైత సిద్ధాంత
గ్రంథములు అన్ని గ్రంథములను మించినవి, దాని రచయిత యోగులకు
ఈశ్వరుడైన యోగీశ్వరుడు.

5) త్రైత సిద్ధాంత గ్రంథములు కనిపిస్తే దుష్టశక్తులు భయముతో వణికిపోతాయి.
త్రైత సిద్ధాంత గ్రంథములను దగ్గర ఉంచితే యోగశక్తికి తాళలేక
భయపడిపోతాయి.

6) త్రైత సిద్ధాంత జ్ఞానము భగవద్గీత తరువాత చెప్పబడిన అతి గొప్ప జ్ఞానము.
త్రైత సిద్ధాంత గ్రంథములలో కృష్ణుడు ముందు చెప్పని జ్ఞానమును కూడా
యోగీశ్వర్లు చెప్పారు.

7) త్రైత సిద్ధాంత జ్ఞానము మానవ జీవితమునకు గొప్ప వెలుగు.
త్రైత సిద్ధాంత వెలుగులోనికి పోయిన వానికి అది దైవశక్తి అని తెలియును.

8) త్రైత సిద్ధాంత భగవద్గీతను వ్రాసినది యోగీశ్వర్లు. అందువలన
త్రైత సిద్ధాంతము అంటే ఏమిటో, అది ఎంత గొప్పదో తెలియబడినది.

9) త్రైత సిద్ధాంతమును గురించి తెలియగలిగితే, యోగీశ్వరుల గ్రంథములను
చదువగలిగితే, ఏ మతస్థుడైనా ఒప్పుకొని తీరును, దానిని ఆచరించును.

10) త్రైత సిద్ధాంతము ప్రత్యక్షముగా భగవంతుడు చెప్పినది. అందువలన అన్ని
మతముల సారాంశము త్రైత సిద్ధాంత గ్రంథములలో కలదు.

11) త్రైత సిద్ధాంత గ్రంథములు వ్యక్తి వ్రాసినవి కావు, వ్యక్తిలోని శక్తి వ్రాసినవి.
అందువలన అన్నీ రహస్యములే చదివి తెలుసుకోండి.

12) త్రైత సిద్ధాంతము భగవద్గీత, బైబిలు, ఖురాన్ గ్రంథములలో కలదు. అయినా
హిందువులకుగానీ, క్రైస్తవులకుగానీ, ముస్లీమ్‌లకుగానీ ఆ విషయము
తెలియదు.

# ముందు మాట

ఈ విశ్వములో కొన్ని ప్రశ్నలకు జవాబులు లేవు, జవాబులు లేవు అని అనేకంటే సరైన విధానములో పరిశోధనలు జరగటం లేదు అనటం సబబు. శాస్త్రవేత్తలుగా పేరుగాంచిన వారు కొన్ని ప్రశ్నలకు జనరల్ సైన్స్ (సామాన్య శాస్త్రము) తో అనుసంధానించి జవాబులు చెప్పగలరు. కానీ ఈ విశ్వములో జరుగుచున్న కొన్ని వింతలు, విస్మయాలకు జనరల్ సైన్స్ మేథ సరిపోవటం లేదు. ఇటువంటి సందర్భములలోనే ఆధ్యాత్మిక కోణం అవసరం పడుతుంది. ఆ కోణంతో జనరల్ సైన్స్‌ను, సూపర్ సైన్స్‌ను ఏకీకృతం చేసి సమాధానాలు చెప్తున్న బోధలు ఎన్నో ఉన్ననూ **"త్రైత సిద్ధాంతము"** వాటన్నింటికంటే మేటిగా ఉందని ఆ గ్రంథములు పరిశీలించిన నాకు అర్థమయినది. శ్రీశ్రీశ్రీ ఆచార్య ప్రబోధానంద యోగీశ్వరులు వారు ఇప్పటికి 80 గ్రంథములు రచించిరి. ఆయన రచించిన గ్రంథములను ఏ సైంటిస్ట్ పరిశీలించి, పరిశోధించినా ప్రతీ గ్రంథము ఒక నోబెల్‌ప్రైజ్ అందించగలదు. ఈ నా మాటలు అతిశయోక్తిగా అనిపించినా, ఫరవాలేదు కానీ మీరు "వారు వ్రాసిన గ్రంథములను వారి పరిధిలో వారు వ్రాసి యుంటారులే" అని సరిపెట్టుకోకుండా చదువగలిగితే నా మాటలు అతిశయోక్తులు కావని అంగీకరిస్తారు. వారి గ్రంథములు చదివిన హేతువాదులు మరియు నాస్తికవాదులు వాస్తవమైన ఆస్తికవాదులుగా మారటం వారి బోధల ప్రత్యేకత. శ్రీ యోగీశ్వరుల వారు వ్రాసిన గ్రంథములను చదివిన తరువాత మనము చదివే సైన్స్‌కు ఒక పరిధి ఉందని, మనకు కనిపించని ఎన్నో భూతములు, ఉపభూతములు, మహాభూతములు కలవని, వివిధ ఆకారాలలో మనకంటికి కనిపించని ఎక్స్‌రేలాగ, ఇన్‌ఫ్రారెడ్ మొదలగు తరంగాలవలె కనిపించకుండా కేవలము 'జ్ఞానము' అనే కాటుక పెట్టుకునే వారికే కనిపించేటట్లు మన చుట్టూ ఉండి మనము చేసుకున్న పాప పుణ్యములకు, సుఖ దుఃఖములు ఫలితములుగా అందిస్తూ దేవుని సేవకులై వాటి విధులను నిర్వరిస్తున్నవని తెలియగలదు. అన్నింటినీ ఈ గ్రంథములో వివరించటం నాకు సాధ్యము కాదు కనుక ఆయన చెప్పిన కొన్ని అంశములనే మీతో పంచుకునేందుకు ఈ రచన తోడ్పడుతుందని నా ఆకాంక్ష. అందులో ముఖ్యమైనది 2001 సంవత్సరం, సెప్టెంబర్ 11

(9/11) నెలలో అమెరికాలో ప్రపంచ వాణిజ్య కేంద్రమునకు చెందిన ట్విన్ టవర్స్ భవన సముదాయము కూలిపోవటం. 110 అంతస్తుల భవనములు కూలిపోయాయి. ఆ టవర్స్‌లో నిత్యం పనిచేసే 50,000 మంది ఉద్యోగులలో అధికారిక లెక్కల ప్రకారం 3000 మంది చనిపోయారు. ఉగ్రవాదుల దాడిగా పేర్కొంటున్న ఈ ప్రమాదం వెనుక దేవుని సైనికులుగా, వారివారి పాపములను అనుసరించి శిక్షలు వేసే మహాభూతము యొక్క ప్రమేయం కూడా ఉందన్న విషయం అతి రహస్యము. దీనికి ఆధారము ఇంతవరకూ ఈ ప్రమాదం ఉగ్రవాదుల చర్య ఒక్కటే కారణము కాదనీ విజ్ఞులు పరిశోధించి చెప్పటము శ్రీ యోగీశ్వరుల వారు చెప్పిన విషయమునకు ఊతము ఇస్తున్నది. కూలిపోతే భవంతులు కూలిపోవచ్చును గానీ, ఏదో వాటిని అణచి వేసినట్లు కొంత భవన సముదాయము నేలలోనికి (భూమిలోనికి) ఎన్నో అడుగులు కూరుకు పోవటమేమిటని వారు చేసిన పరిశోధనలో సందిగ్ధత ఇంకా తేలనేలేదని ప్రపంచములో అందరికీ తెలుసు. ఆ విషయాలను నేను కొన్నింటిని సేకరించి శ్రీ యోగీశ్వరుల వారు వ్రాసిన (గ్రంథములకు) రచనలకు ప్రపంచ ఆధారాలను చూపించే అవసరము లేకపోయినా, మనందరికీ అర్థమయ్యేందుకు ఈ ప్రయత్నం. టాట్! ఇదేదీ మేము నమ్మము "రాకెట్ యుగములో రాతి యుగపు మాటలా?" అని ఎవరైనా అంటే వారిని 20వ శతాబ్దపు ప్రాచీనులుగా లెక్కించాల్సి ఉంటుంది. వారందరికీ తరువాత మ్యూజియములు కడదాము. భౌతికతే నమ్మగలం అనే వారికి అభౌతిక ప్రపంచమును చూపించే 'జ్ఞాన' మనే కాటుక దిద్దుతున్నారు. శ్రీశ్రీశ్రీ ఆచార్య ప్రబోధానంద యోగీశ్వరుల వారి లైన్లో మీరు ఉండనంటే వెనుక పడిపోతారు. జాగ్రత్త! నమ్మనివారి సంగతి వదలి రండి! మనమందరము ఆ జ్ఞాన కాటుకను మన కళ్ళకు పెట్టుకుందాము!

ఇట్లు

ఓ భక్త పరమాణువు

**ఆరవెల్లి ధన్వంత్రి ఆచార్యులు**

(జీవరసాయన శాస్త్ర ఉపాధ్యాయుడు)

# ట్విన్ టవర్స్ ట్రూత్

## (అమెరికన్ టవర్స్ ప్రమాదం వెనుక వాస్తవము ఏది? గ్రహించగలమా?)

పద్నాలుగు సంవత్సరాల క్రితము అనగా 2001వ సంవత్సరము, సెప్టెంబర్ 11వ తేదీన ప్రపంచ చరిత్రలో పెద్ద దుర్ఘటన జరిగింది. అదే అమెరికాలో ప్రపంచ వాణిజ్య కేంద్రానికి చెందిన ట్విన్ టవర్స్ భవన సముదాయము మీద, అమెరికాలో ఫ్లోరిడా కేంద్రముగా ఏకకాలములో బయలు దేరిన నాలుగు పౌర విమానాలు దాడి చేశాయి. ఆ దాడిలో 110 అంతస్తుల భవన సముదాయము కూలిపోయింది. విమానంలో ఉన్నవారు సుమారు 250 మంది టవర్స్‌లో ఉన్న 3000 మంది చనిపోయారు. అమెరికా దేశమంతా విస్మయం చెందింది. ఉగ్రవాద చర్యగానే పరిగణించింది. దీనికి నివేదికలు సమర్పించమని ఎన్నో కమిటీలు వేసింది. ఇంత విధ్వంసానికి కేవలం విమానాలు ఢీకొనుటయే కారణమా? లేక ఇంకా పేలుడు పదార్థాలు ఏమైనా కారణమా? అమెరికన్ దేశానికి అర్థము కాని విషయం ఏమంటే బోయింగ్ 717 వంటి భారీ విమానం ఢీకొట్టినా తట్టుకుని నిలబడగల సామర్థ్యంతో 1-2 టవర్లు పకడ్బందీగా నిర్మించారని భారీ నిర్మాణాల నిపుణులు స్పష్టం చేశారు. మరి అవి ఎట్లా కూలిపోయాయి? కూలిపోవటము కాకుండా కొన్ని అంతస్థులు కూరుకు పోయాయి. కూలి పోవటం విమానాల దాడి వలన అని కొంత సరిపెట్టుకున్నను, రెండు భవనాల క్రింద అంతస్థులు మొత్తము భూమిలోనికి ఎట్లు కూరుకుపోయాయి అనేది అమెరికా దేశానికే కాదు, ఈ ప్రపంచములో ఉన్న ఎవరికీ అర్థము కాలేదు. ట్విన్ టవర్స్ దుశ్చర్యకు సంబంధించి రెండు పరస్పర విరుద్ధ నివేదికలు వెలువడ్డాయి.

1) అమెరికా పాలకులు అధికారికంగా విడుదల చేసిన కమిషన్ విచారణ నివేదిక.

2) పదిహేను వందలమంది సుప్రసిద్ధ అమెరికన్ భవన నిర్మాణ నిపుణులు (ఆర్కిటెక్ట్స్), ఇంజనీర్లు విడుదల చేసిన విశిష్ట నివేదిక. అదే 'ఇన్విస్టిగేటర్ న్యూస్' వీరు 'నిజ నిర్ధారణ ఉద్యమం' పేరుతో 2010 ప్రాంతంలో ఈ నివేదికను వెలువరించారు. అందులో వారు చెప్పిన ముఖ్యమైన మాటలు శ్రీశ్రీశ్రీ ఆచార్య ప్రబోధానంద యోగీశ్వరుల వారు చెప్పిన వాస్తవానికి కొద్దిగా సరిపోతున్నది. ఆ మాటలేమంటే "ఉత్తర దక్షిణ టవర్లు 47 అంతస్థుల ఉన్న 7వ టవరు జెట్ విమానాల తాకిడివల్ల, వాటితో వ్యాపించిన మంటలతో గానీ ధ్వంసం కాలేదు పేలుడు పదార్థాలతో, నియంత్రిత విధ్వంసంతో టవర్స్ నాశనమయినాయి."

ఇక్కడ వీరి రెండవ మాట వాస్తవానికి దూరంగా ఉంది. అక్కడ పేలుడు పదార్థాల అవశేషాలు ఒక్కటి కూడా దొరకలేదు కనుక ఇక మొదటిమాట అయిన జెట్ విమానాల తాకిడివల్ల, వాటితో వ్యాపించిన మంటలతోగాని ధ్వంసం కాలేదు అనే మాట మాత్రము నూటికి నూరు శాతము వాస్తవం అయితే పేలుడు పదార్థాలతో, నియంత్రిత విధ్వంసంతో టవర్స్ కూలలేదంటున్నారు, జెట్ విమానాల తాకిడికి కూడా టవర్స్ కూలలేదంటున్నారు. ఈ రెండూ కాకుండా ఏది సరైన కారణం? అని మీరు ప్రశ్నించవచ్చును. ఈ విషయం తేల్చి చెప్పుటకు నేను అశక్తుడినే అయినప్పటికీ **శ్రీశ్రీశ్రీ ఆచార్య ప్రబోధానంద యోగీశ్వరుల** వారు **"త్రైతాకార రహస్యము", "హేతువాదము-ప్రతివాదము"** అనే గ్రంథాలను అనుసరించి మాత్రమే వివరణ కొంత ఇచ్చుటకు ప్రయత్నం చేయుదును. శ్రీ యోగీశ్వరులవారు టవర్స్ ప్రమాదం వెనుక విమానాల తాకిడితో పాటు ఇంకా ఎవరు కారణం? అనే విషయాన్ని తెలియజేసే ముందు ఆ రోజు అనగా 2001, సెప్టెంబర్ 11వ తేదీన అమెరికాలో


టవర్స్ ప్రమాదం మనకు భౌతికంగా కనిపించే దానిని గూర్చి ముందు తెలుసుకుందాము. దీని గూర్చి మరింత సమాచారము క్రిందగల వార్తాపత్రికలో ఉంది.

# 'టవర్స్' శిథిలాల కింద 'ట్రూత్'



ఏబీకే ప్రసాద్
సీనియర్ సంపాదకులు

నిజనిర్ధారణ సమాచారం కలచివేసే విధంగా ఉండడం వల్ల ప్రధాన మీడియా, పార్లమెంట్ చాలావరకు మౌనముద్ర దాల్చాయని కూడా 'ట్రూత్' పేర్కొన్నది. తన నివేదిక ముగింపులో ఇంకా ఇలా చెప్పింది: 'ఉత్తర దక్షిణ టవర్లు, 47 అంతస్తులు ఉన్న 7వ టవరు జెట్ విమానాల తాకిడి వల్ల, వాటితో వ్యాపించిన మంటలతో గానీ ధ్వంసం కాలేదు. పేలుడు పదార్థాలతో, నియంత్రిత విధ్వంసంతో టవర్స్ నాశనమైనాయి.'




*'చరిత్రపుటలకు ఎక్కకుండా వాస్తవాలను పూర్తిగా తొలగించివేశారు.'*

***– నోమ్ చామ్‌స్కీ (అమెరికా ట్విన్ టవర్స్ మీద దాడికి స్పందనగా రాసిన గ్రంథం '9/11, 2002' నుంచి)***

*'మానవులలో ఒక ప్రత్యేక లక్షణం ఉంది. తమకు అనుకూలంగా లేకుంటే చాలు, ఎంతటి సత్యాన్నైనా పొక్కకుండా కప్పెడతారు.'*

***–హాన్స్ కోనింగ్ (కొలంబస్ గ్రంథకర్త. రెండో ప్రపంచ యుద్ధంలో బ్రిటిష్ సేనలతో పోరాడి, తరువాత అమెరికాలో స్థిరపడిన హాలెండ్ జాతీయుడు)***

సెప్టెంబర్ 11... పదమూడేళ్ల క్రితం (2001) సరిగ్గా ఇదే రోజున చరిత్ర మరువలేని దుర్ఘటన జరిగింది. మరో మూడురోజులలో దీనిని ప్రపంచం మరోసారి గుర్తు చేసుకోబోతున్నది. పాలకులూ, పాలనా వ్యవస్థలూ ప్రపంచంలో ఖండఖండాలలో వారి ప్రజా వ్యతిరేక విధానాల ద్వారా ఉగ్రవాదం తలెత్తడానికి ఎలా దోహదపడుతూ ఉంటారో, ఉగ్రవాద చర్యలకు ఎలా ఊతం ఇస్తుంటారో ఆలస్యంగా బయటపడుతున్న నిజాలు వెల్లడిస్తూనే ఉన్నాయి. ట్విన్ టవర్స్ దుశ్చర్యకు సంబంధించి రెండు పరస్పర విరుద్ధ నివేదికలు వెలువడ్డాయి.

- అమెరికా పాలకులు (జార్జిబుష్ జూనియర్) అధికారికంగా విడుదల చేసిన కమిషన్ విచారణ నివేదిక.
- పదిహేను వందల మంది సుప్రసిద్ధ అమెరికన్ భవన నిర్మాణ నిపుణులు (ఆర్కిటెక్ట్స్), ఇంజనీర్లు విడుదల చేసిన విశిష్ట నివేదిక. అదే

'ఇన్వెస్టిగేటర్ న్యూస్'. వీరు 'నిజ నిర్ధారణ ఉద్యమం' పేరుతో 2010 ప్రాంతంలో ఈ నివేదికను వెలువరించారు.

అమెరికాలోని ప్రపంచ వాణిజ్య కేంద్రానికి చెందిన ట్విన్ టవర్స్ భవన సముదాయం మీద, అక్కడి ఫ్లొరిడా కేంద్రంగా ఏకకాలంలో బయలుదేరిన నాలుగు పౌర విమానాలు దాడి చేశాయి. 110 అంతస్తుల ఆ భవన సముదాయం కుప్పకూలింది. ఆ టవర్స్‌లో నిత్యం పని చేసే 50,000 మంది ఉద్యోగులలో అధికారిక లెక్కల ప్రకారం 3,000 మంది చనిపోయారు. ఇక అమెరికా యుద్ధ తంత్ర కేంద్ర కార్యాలయం పెంటగాన్ మీద జరిగిన విమానదాడిలో 125 మంది చనిపోయారు. వీరితో పాటు మొత్తం ఆ నాలుగు విమానాలలోను ప్రయాణిస్తున్న 256 మంది కూడా చనిపోయారని కూడా ప్రకటించారు. ఈ మృతుల సంఖ్య పెరల్ హార్బర్ మీద జపాన్ చేసిన దాడి (డిసెంబర్ 1941) కారణంగా మరణించినవారి సంఖ్య కంటే ఎక్కువేనని అధికారిక కమిషన్ తన నివేదికలో వెల్లడించింది.

**కొని తెచ్చుకున్న కొరివి**

ఈ విషయంతో పాటే, '2001, సెప్టెంబర్ 11తో అమెరికా ఇక మారిపోయిన దేశం'గా అవతరించవలసి వచ్చిందని ప్రకటించింది. ఇంకా, 'ఇస్లామిస్ట్ ఉగ్రవాదుల బెడద 1990 వరకు లేద'నీ, ఆ తరువాతే ప్రారంభమై, పదేళ్ల వ్యవధిలోనే ఉగ్రవాదం నుంచి ప్రమాదం తీవ్రమైందని కూడా బుష్ ప్రభుత్వ విచారణ కమిషన్ ప్రకటించింది. అంటే, 1990 దాకా లేని ఉగ్రవాద బెడద,

**రెండో మాట**

తరువాత తలెత్తడానికి ఉన్న పూర్వరంగం అంతా అరబ్ ప్రపంచానికి సంబంధించినదేనని అమెరికా భాష్యం. అక్కడ అప్పటికి ఏకైక సెక్యులర్ శక్తిగా ఉన్న పాలకుడు సద్దాం హుస్సేన్. ప్రజలను మూకుమ్మడిగా హత మార్చే విషపూరిత అణ్వాయుధాలను సద్దాం ప్రభుత్వం రూపొందిస్తున్నదన్న ఆరోపణతోనే ఇరాక్ మీద దాడులకు అమెరికా పథకం రచించింది. ఈ ఆరో పణలను ఐక్యరాజ్య సమితి మొదట ఆమోదించలేదు. కానీ అమెరికా ఒత్తిడి తోనే విచారణ కోసం 'బ్రిక్స్ కమిషన్'ను నియమించింది. ఇరాక్‌లో తనిఖీలు జరిపిన ఈ కమిషన్ అక్కడ మారణాస్త్రాలను తయారు చేస్తున్నారని చెప్ప డానికి అవసరమైన ఆధారాలు లేవని తేల్చింది. ఇరాక్ పెట్రోలియం వనరులే

లక్ష్యంగా ఉన్న అమెరికా బ్రిక్స్ కమిషన్ తీర్పును ఖాతరు చేయకుండా ఆ దేశం మీద దాడులకు దిగింది. అమెరికా సహా బ్రిటన్, ఫ్రాన్స్, జపాన్, జర్మనీలు కలసిన దుష్టకూటమి జరిపిన దాడి కారణంగా ఇరాక్ సర్వనాశనమైంది. 15 లక్షల మంది హతమయ్యారు. ఇందులో బాలల సంఖ్య 4-5 లక్షలని అంచనా. చివరికి రుజువులు లేని ఆరోపణలతో సద్దాంనూ ఉరితీసింది. వీటన్నిటి ఫలితంగానే ఇస్లామిక్ ఉగ్రవాదం పెరిగింది. ఈ పరిణామమే అరబ్ ప్రపంచంలోని పెక్కు ప్రభుత్వాలు, వ్యవస్థలు (నిరంకుశ, ప్రజాతంత్ర పాలకులన్న తేడా లేకుండా) కూలిపోవడానికి దోహదపడింది. తిరుగుబాట్లకు కూడా ప్రోత్సాహమిచ్చింది.

**పరస్పర విరుద్ధ నివేదికలు**

ఇంతకీ సొంత గూటిని కూల్చుకునే పాలకులు చరిత్రలో ఉంటారా అని ప్రశ్నించుకుంటే, ఇందుకు కొన్ని ఉదాహరణలు మాత్రం లేకపోలేదు. ముస్సోలినీ, హిట్లర్ ఏం చేశారు? రాజకీయ ప్రాపకం కోసం జర్మనీ పార్లమెంటు రీచ్‌స్టాగ్ భవంతికి నాజీ మూకల చేత నిప్పు పెట్టించి, ఆ పాపాన్ని హిట్లర్ కమ్యూనిస్టులపైకి నెట్టాడు. అసలు టవర్స్ మీద దాడికి ముందుగానే బుష్ (జూ) మారుమూల ప్రాంతంలో ఎందుకు తలదాచుకోవడానికి వెళ్లినట్టు? సోవియెట్‌ను బూచిగా చూపి అఫ్ఘానిస్తాన్‌లో తొలి ప్రజాతంత్ర ప్రభుత్వాన్ని కూల్చడానికీ, మధ్యాసియా సోషలిస్ట్ రిపబ్లిక్‌లోకి చొరబడడానికి ఆ చిన్న దేశాన్ని ముఖద్వారంగా మార్చడానికీ తాలిబాన్‌లను సాకి ఆయుధాలు ఇచ్చింది అమెరికాయే. తాలిబాన్‌ల నుంచి పుట్టిందే అల్‌కాయిదా ఉగ్రవాదం. అమెరికా అండతోనే ఉన్మాదశక్తులుగా ఎదిగినవాళ్లే ఇస్లామిక్ ఉగ్రవాదులు. వీరిపై బిన్‌లాడెన్ ముద్రవేస్తే గానీ రాజ్య విస్తరణ, సైనిక పారిశ్రామిక విస్తరణ అనే జమిలి పెట్టుబడిదారీ వ్యవస్థను రక్షించుకోవడం అమెరికాకు సాధ్యంకాదు. తన ఉనికి కోసం మెజారిటీ ఉగ్రవాదానికీ, మైనారిటీ ఉగ్రవాదానికీ మధ్య వ్యత్యాసాన్ని చెరిపివేసేదే పెట్టుబడిదారీ వ్యవస్థ అని విస్మరించరాదు. బహుశా ఈ పరిణామక్రమాన్ని శ్రద్ధగా అవగాహన చేసుకోవడం వల్లనే, శాస్త్ర సాంకేతిక రంగాలతో దానిని సంధానించబట్టే 9/11 ఘటనకు దారితీసిన కారణాల మీద నిజనిర్ధారణ విచారణ ఉద్యమం (ట్రూత్ మూవ్‌మెంట్) అధ్యయనం చేసింది. వాస్తవాలు తెలుసుకునేందుకు అంతర్జాతీయ స్థాయిలో విచారణ చేపట్టాలని డిమాండ్ చేసింది.

మరో కోణంతో జరిగిన ఈ డాక్యుమెంట్ రచనకు, నిజ నిర్ధారణ ఉద్యమానికి రథసారథి రిచర్డ్ గేజ్. భవన నిర్మాణ, వాస్తు నిపుణుడైన గేజ్ 1,500 మంది నిపుణులతో ట్రూత్ ఉద్యమాన్ని ఆరంభించారు. ఈ విశిష్ట సంస్థకు ప్రపంచవ్యాప్తంగా 14,000 శాఖలు ఉన్నాయి. 'మేము దాడి కుట్రకు సంబంధించిన సిద్ధాంతాల జోలికి పోదలుచుకోలేద'ని కూడా ఆ సంస్థ స్పష్టంగా చెప్పింది. 9/11 ఘటన మీద వచ్చిన అధికారిక నివేదికల గురించి కొన్ని సమాధానాలు కావాలని వారు కోరుతున్నారు. కానీ గత దశాబ్దంగా అమెరికా పాలకులు ఆ ఊసే ఎత్తడం లేదు.

**'ట్రూత్'ను గమనించాలి**

'ఈ దుర్ఘటనలో పలువురు ప్రత్యక్ష సాక్షుల నుంచీ, ముఖ్యుల నుంచీ నేరుగా సాక్ష్యాలు సేకరించాం. ఫొటోలు, వీడియో ఫోరెన్సిక్, శాస్త్రవేత్తల నుంచి వాంగ్మూలాలు తీసుకున్నాం. కీలకమైన ఈ అంశాలను అధికార నివేదిక విస్మరించింది. వ్యక్తుల, ఏజెన్సీల సాక్ష్యాలను వక్రీకరించడం లేదా ధ్వంసం చేయడం జరిగింది' అని అనధికార నిజనిర్ధారణ సంస్థ చెబుతోంది. ట్రూత్ సంస్థ వెబ్‌సైట్‌లో ఈ డాక్యుమెంట్లన్నీ ఉన్నాయి. ప్రజలను మరింత చైతన్యవంతం చేసేందుకు ఇందుకు సంబంధించిన సమాచారంతో డీవీడీలు, పత్రాలు, బ్రోచర్లను కూడా ఆన్‌లైన్‌లో అందుబాటులో ఉంచారు. 2006 మార్చిలో ఈ సంస్థ (ఏఈ 9 11 ట్రూత్) ఆవిర్భవించింది. ఈ సంస్థ విచారణలో కొన్ని వాస్తవాలు వెలుగుచూసిన మాట నిజం. అవి:

- స్వయం చోదిత క్షిపణుల మాదిరిగా పౌర విమానాలు దాడి చేయడంతోనే ఆ టవర్స్ కూలలేదనీ, రిమోట్ కంట్రోల్ లాగా నియంత్రిత విధ్వంస కాండ (కంట్రోల్డ్ డిమోలిషన్)తోనే కూలాయి.
- బోయింగ్ 717 వంటి భారీ విమానం ఢీకొట్టినా తట్టుకు నిలబడగల సామర్థ్యంతో 1-2 టవర్లను పకడ్బందీగా నిర్మించారని భారీ నిర్మాణాల నిపుణులు, వాస్తు శాస్త్ర నిపుణులు స్పష్టం చేశారు. కానీ అసలు ఫోరెన్సిక్ నిపుణుల సాక్ష్యాలే అధికారిక నివేదికలో లేవు. క్రిమినల్ ఇన్వెస్టిగేషన్ జరగలేదు.
- ఇంతటి భారీ స్థాయిలో మానవ ప్రేరితంగా జరిగిన దుర్ఘటన మీద నిష్పాక్షికంగా, సమగ్రంగా విచారణ జరిపించాలి. ప్రపంచ వ్యాప్తంగా ఉన్న నిజాయితీపరులైన న్యాయశాస్త్ర నిపుణులతో, న్యాయమూర్తులతో,

ఇంజనీర్లతో, సామాజిక కార్యకర్తలతో ఆ విచారణ జరిపించాలి.

ఈ విధ్వంసం వెనుక ఉన్న వాస్తవాలను వివరిస్తూ ట్రూత్ సంస్థ అమెరికాలోని 30 నగరాలకు చెందిన, 23 దేశాలకు చెందిన దాదాపు ఏడేసి వందల మందికి 200 చిత్రాలను ప్రదర్శించింది. వీటితో 85 శాతం వీక్షకులు ఆమోదించారు. తన ఫిర్యాదును ప్రతి పార్లమెంట్ సభ్యునికీ కూడా 'ట్రూత్' అందించింది. నిజనిర్ధారణ సమాచారం కలచివేసే విధంగా ఉండడం వల్ల ప్రధాన మీడియా, పార్లమెంట్ చాలావరకు మౌనముద్ర దాల్చాయని కూడా ట్రూత్ పేర్కొన్నది. తన నివేదిక ముగింపులో ఇంకా ఇలా చెప్పింది: 'ఉత్తర దక్షిణ టవర్లు, 47 అంతస్తులు ఉన్న 7వ టవరు జెట్ విమానాల తాకిడి వల్ల, వాటితో వ్యాపించిన మంటలతో గానీ ధ్వంసం కాలేదు. పేలుడు పదార్థాలతో, నియంత్రిత విధ్వంసంతోనే టవర్స్ నాశనమైనాయి.' కాబట్టి ఈ విధ్వంసానికి సవాలక్ష కారణాలు వెతకాలి. ట్రూత్ నివేదిక చెబుతున్నది ఇదే. మళ్లీ అధికారంలోకి రావడం కోసం మూడు లక్షల నల్లవాళ్ల ఓట్లను మాయం చేసిన వాడికి అమెరికా నుంచి ఉగ్రవాదాన్ని సృష్టించడం కష్టమా?

*(వ్యాసకర్త మొబైల్: 9848318414)*

"ఆ రోజు అనగా 2001, సెప్టెంబర్ 11వ తేదీ ఉదయం 8.45 నిమిషములకు మొదటి విమానం ప్రపంచ వాణిజ్య కేంద్రము (World Trade Center) భవన సముదాయము (టవర్స్)లో ఉత్తర దిక్కున ఉన్న టవర్‌ను ఢీకొట్టింది. అది జరిగిన కొన్ని నిమిషములలో దక్షిణ దిక్కున ఉన్న టవర్‌ను మరో విమానం ఢీకొట్టింది, పొగ, మంటలు టవర్స్‌నుండి రావటం ప్రారంభ మయింది. అందులో ఉన్నవారంతా బయటకు రావాలని తీవ్ర ప్రయత్నం చేస్తున్నారు. అది జరిగిన గంట కాలమునకు ఆ రెండు టవర్స్ పూర్తిగా కూలిపోయాయి. ఈ రెండు టవర్స్ ఒక్కొక్కటి 110 అంతస్థులు కలవు. మరియు 97 ఎలివేటర్స్ కలవు. ఆ రెండు టవర్స్ మొత్తము 200000 (రెండు లక్షల టన్నుల) ఇనుముతో (స్టీల్‌రాడ్స్) తో తయారు చేయబడ్డాయి మొత్తము దగ్గరదగ్గరగా 5,00,000 (5 లక్షల టన్నులు బరువు కల్గిన భవనాలు, పెద్ద హరికేన్ (తుఫాన్) 225 కిలోమీటర్ల

స్పీడుతో వచ్చిననూ తట్టుకోగల సామర్థ్యం వాటికి ఉన్నదని నిపుణల అంచనా. మరి విమానాల దాడిలన ఇంత ప్రమాదం జరిగేందుకు అవకాశము ఉందా? అనేది నా ప్రశ్నే కాదు ప్రపంచములో ఉన్న అందరి ప్రశ్నతో పాటు ఆ పని చేయించింది అని అనుకుంటున్న ఉగ్రవాద సంఘముల ప్రశ్నకూడాను. దీనికిప్పుడు సామాన్య శాస్త్ర పరిధిలో సమాధానము లేదు. ఇప్పటికి 15 సంవత్సరాలు పూర్తయినా ఇంకా ఇందులో సందిగ్ధత తీరలేదు అనేది నిర్వివాదాంశము కనుక దీనికి సూపర్ సైన్స్ (బ్రహ్మ విద్యాశాస్త్రం) కోణంలో సమాధానము **శ్రీ ఆచార్య ప్రబోధానంద యోగీశ్వరులు** అందించినది చూద్దాము. ఆ సమాచారము ఆయన మాటలలోనే విందాము.

"మేము పరిశోధకులము అను మాటను అడ్డము పెట్టుకొని, మాకు తెలిసినంత ఎవరికీ తెలియదని, మేము చెప్పినదే అందరూ నమ్ముతారను ధైర్యముతో వాస్తవముగాని విషయములను కూడా చెప్పుచున్నారని, వాటిని మనము గ్రుడ్డిగా నమ్ముచున్నామని ఎవరూ అనుకోవడము లేదు. మన కంటికి కనపడు దృశ్యములోని సత్యమును తెలుసుకొనుటకు ఎవరూ సరిగా ప్రయత్నము చేయలేదని తెల్పుటకు ఒక విషయమును ఉదాహరణగా వివరించుకుందాము. అమెరికాలో ఆల్‌ఖైదా తీవ్రవాదులు (World Trade Center) టవర్స్ మీద విమానముతో దాడిచేసిన విషయము అందరికీ తెలుసు. నూరుకు పైగా అంతస్థులున్న టవర్‌ను దాదాపు 75 అంతస్థుల దగ్గర విమానము టవర్‌లోనికి దూరిపోయి నిప్పు అంటుకున్నది. విమానములో పెట్రోలు ఉన్నదానివలన విమానము దూరిన అంతస్థుతో సహా దాని పై అంతస్థులు రెండూ, క్రింది అంతస్థులు రెండూ అగ్ని ప్రమాదానికి గురికావచ్చును. అక్కడ జరిగినది ప్రత్యక్షముగా టీవీలో

కనిపిస్తున్నది. మనము చెప్పుకున్నట్లు ఐదారు అంతస్థులు మాత్రమే అగ్ని ప్రమాదానికి గురియైనవి. ఆ రోజు ఆల్‌ఖైదా తీవ్రవాదులు కూడా విమానముతో టవర్సును గుద్దించి విమానములో ఉన్నవారినీ, అక్కడ ప్రమాదమునకి గురియగు అంతస్థులలో ఉన్నవారినీ చంపాలనుకున్నారే తప్ప, ఆ ప్రమాదములో టవర్స్ కూలి పోతాయనీ, పెద్ద ప్రమాదం ఏర్పడుతుందని వారు కూడా అనుకొని వుండరు. తీవ్రవాదులు అనుకున్న దానికంటే ఎక్కువ ప్రమాదము జరిగిందని చెప్పవచ్చును.

WTC టవర్లు ఒకదాని తర్వాత ఒకటి కూలిపోవడము ప్రత్యక్షముగా టీవీలో చూచాము. మేము కాదు బహుశా అందరూ చూచి ఉంటారు. ఒక టవర్ ముందు కూలిపోయింది. కూలిపోయిన మొదటి టవరు, 'భాగవతములో బలిచక్రవర్తిని వామనుడు తలమీద త్రొక్కితే చక్కగా భూమిలోనికి పోయినట్లు' ఏమాత్రము ప్రక్కకు పడకుండా నిటారుగా భూమిలోనికి పోయినట్లు కనిపించింది. ప్రమాదము జరిగినది పైనకాగా, పై అంతస్థులుగానీ, ప్రమాదము జరిగిన అంతస్థులుగానీ కూలిపోకుండా అవి అట్లా ఉండగానే, క్రింద భూమిదగ్గరున్న అంతస్థులు భూమిలోనికి పోయినట్లు, నిటారుగా పైనుండి క్రిందివరకు పోవడము చూస్తే, అక్కడ కూడా మానవునికి తెలియనది ఏదో జరిగినదని అనుమానము రాక తప్పదు. రెండవ టవర్ కూడా మొదటి టవర్ పోయినట్లే కనిపిస్తూ పోయింది. తీవ్రవాదులు దాడి చేసినప్పుడు రెండు టవర్లు కూలిపోయిన మాట వాస్తవమే. అవి మన కళ్ళముందే కూలిపోయాయి, అంతవరకూ నిజమే, అయితే ఆ టవర్లు ఆ విధముగా కూలిపోవుటకు సరిపడు సంఘటన, అక్కడ తీవ్రాదులు చేసిన యాక్సిడెంట్‌కు టవర్లు కూలిపోయిన దానికి ఏమాత్రము సరిపోదు. అక్కడ జరిగిన దానికి ఏదో ఒకటి అల్లి

కాంక్రీటులో వాడిన ఇనుము కరిగి పోవటము వలన అలా జరిగిందని సర్ది చెప్పారు. అయితే వారు చెప్పినట్లు అన్ని అంతస్థులు ఇనుము కరిగే దానికి అవకాశము ఉన్నదా అంటే, అంత ఇనుము కరిగే అవకాశము లేదనే చెప్పవచ్చును. అమెరికాలో ఆ టవర్సు కూలిపోవడానికి పూర్తి కారణము విమాన ప్రమాదము కానేకాదు. ఉగ్రవాదులు అనుకొన్నది, చేసినది కొంతే. అయితే అక్కడ వారికి కూడా తెలియకుండా ఎక్కువ జరిగినది. దాడిచేసిన ఉగ్రవాదులే కాకుండా మనుషులకు ఎవరికీ తెలియని శక్తి ఏదో అక్కడ పని చేసింది అని సులభముగా చెప్పవచ్చును. టవర్స్ కూలిపోయిన విధానము చూస్తూనే ఆ విషయము మా అంచనాకు వచ్చింది. ఏదో ఒక శక్తి అదృశ్య రూపములో అక్కడకు వచ్చి ఆ టవర్సు మీద తన కాలును పెట్టి లోపలికి తొక్కివేసిందని చెప్పవచ్చును. సైన్సులో అదృశ్య శక్తులు అనునవి లేవు, ఎవరూ నిరూపణ చేయలేరని కొందరనినా, మీకు తెలిసిన సైన్సులో లేవు, మాకు తెలిసిన సైన్సులో ఉన్నాయని మేము చెప్పచున్నాము.

మాకు తెలిసిన సైన్సు సూపర్ సైన్స్ అదియే బ్రహ్మవిద్యా శాస్త్రము. దానిని తెలిస్తే అమెరికాలోని టవర్సు విషయమే కాదు, జపాన్‌లో భూకంప విషయమూ, ఇండోనేషియా సునామీ విషయము అర్థము కాగలవు. వాటి విషయములలో ఉత్పన్నమైన అన్ని ప్రశ్నలకు జవాబులు దొరకగలవు. మాకు తెలిసిన శాస్త్రము ప్రకారము అమెరికాలో ప్రమాదమునకు గురి అయిన రెండుటవర్లనూ ఒక గ్రహం తొక్కింది. ఇండోనేషియాలో సునామీని ఒక భూతము లేపింది, మార్చి 11, 2011వ తేదీ జపాన్‌లో భూకంపము కూడా ఒక భూతము చేసినదే. గ్రహముల శక్తిగానీ, భూతముల శక్తిగానీ ఎవరి అంచనాకు రావు. గ్రహములుగానీ,

భూతములుగానీ, అట్లాంటిక్ సముద్రములోనున్న ట్రయాంగిల్ శక్తికి తెలియకుండా ఇటువంటి విధ్వంసములను చేయవు. దేవుని పాలనకు రాజధానివలెనున్న బెర్ముడా ట్రయాంగిల్ శక్తి ఆధారముతోనే, అనుమతితోనే సునామీలూ, భూకంపములు జరుగుచున్నవి. మార్చి 11, 2011వ తేదీన జరిగిన జపాన్ భూకంపముగానీ, సునామీగానీ బెర్ముడా ట్రయాంగిల్ శక్తికి తెలియకుండా జరుగలేదని చెప్పవచ్చును. ఇటువంటివి ఎన్నో భూమిమీద జరుగుచున్నప్పటికీ, వాటి వెనుకవున్న నిజ స్థితిని మనుషులు తెలుసు కోలేకున్నారు. క్షణాలలో ఎంత దూరమైనా పోగల మేఘములు సముద్రము మీదున్న ట్రయాంగిల్‌కు, గ్రహములకు, భూతములకు మధ్యవర్తిలాగ ఉన్నవి. మనిషికి కనిపించని తతంగములు, యోచించినా తెలియని రహస్యములు ఎన్నో గలవు. ప్రపంచ విజ్ఞానమును సంపాదించు కొన్న వారందరి బుద్ధికి ప్రత్యక్షముగా జరిగే పనులలో తెలియని రహస్యములు ఎన్నోగలవని చెప్పు చున్నాము."

ఇదండీ శ్రీ ఆచార్య ప్రబోధానంద యోగీశ్వరుల వారు **"త్రైతాకార రహస్యము"** అనే గ్రంథములో ఎన్నో అంశాలకు వివరణ అందించిన వాటిలో కొంత సమాచారము. పూర్తి సమాచారము కొరకు ఆ గ్రంథమును పాఠకులు చదువగలరు. అయితే ఇక్కడ ప్రతీ కార్యము వెనుక జీవులు సంపాదించుకొన్న కర్మ (పాపము, పుణ్యము) కలదు. దానిని సుఖ, దుఃఖ రూపములలో అనుభవించేటట్లు ఎన్నో రకములుగా ఉంటుంది. పుణ్యం అనే కర్మ కార్యరూపం దాల్చినప్పుడు గ్రహములే, భూతములే ఆ పుణ్యం తగ్గ సుఖములు జీవులకు సూక్ష్మముగా అందించునుగానీ ప్రత్యక్షముగా కనిపించుటకు అవకాశము లేనందున ఎవరూ నమ్మటం లేదు. ఇటువంటి విషయములలో అనుభవము ప్రధానం తప్ప కనిపించటము ప్రధానము

కాదు. అయితే వాటికి గల కారణాలు మన సైన్సు పరిధిలో చెప్పుకున్ననూ కొన్ని అసంబద్ధముగా ఉన్నట్లు పరిశోధకులను కూడా తికమక పెట్టే సంఘటనలూ కలవు, సందర్భములు కలవు. అయితే 'పాపం' అనే కర్మ కార్యరూపం దాల్చినప్పుడు మాత్రము గ్రహములు, భూతములు కలిగించు శిక్షలు చిత్ర, విచిత్రముగా కొన్ని ఉండును. కొన్ని అటువంటి ఉన్నాయన్న విషయము తెలియకుండా కూడా శిక్షలు వేయగలవు. అయితే కొన్ని సంఘటనలు అసాధారణ రీతిలో జరిగినప్పుడు మాత్రము విస్మయం గొలిపి మేథావులు ఏదో ఒక కారణాన్ని వెతకడమే తప్ప, చేసేది, చూసేది ఏమీ ఉండదు. ఎందుకంటే భూతములు సూక్ష్మములు మన కళ్ళు చూడలేవు. మన కళ్ళు చాలా పరిధి కల్గినవి. జంతువుల జ్ఞానేంద్రియాలు కొంత మనకన్నా బాగా చూడగలవని, వినగలవని వాటికంటే బుద్ధి అనే పొర ఎక్కువగా (పల్చగా) ఉండటం వలననే ఆ విషయాలను కనుగొని మనమే అంగీకరించాము. మన జ్ఞానేంద్రియాలు ఒక పరిధి కల్గి ఉన్నవని అందుకనే మన బుద్ధితో, మన కనులు చూడలేని వాటిని చూసే పరికరాలను కనిపెట్టి వాటితో మ్యాగ్నిఫై చేసే ఎన్నో పరికరాలును, పరిసరాలను చూడగలిగాము. మనము చూడలేని వాటిని సి.సి కెమెరా దీనినే CCTV అంటాము. దీనిలో అతి సూక్ష్మమయిన కొన్ని భూతములను, దెయ్యములను చూడగల్గు చున్నట్లు సమాచారము మనందరికీ తెలిసిందే. అంటే మన కనులకు కొన్ని మెగా పిక్సిల్స్ కెమెరాలగ పరిధి ఉంది. ఉదాహరణకు టీవీ రిమోట్ నుండి వస్తున్న తరంగాలను మన కనులు చూడలేవుకానీ, మన సెల్‌ఫోన్ కెమెరా ఆన్‌చేసి టీవీ రిమోట్ బటన్ సెల్‌ఫోన్ కెమరావద్ద పెట్టి నొక్కితే (ప్రెస్ చేస్తే) టీవీ రిమోట్ నుండి వస్తున్న తరంగాలను మనము చూడగలము. అంటే ఇక్కడ టీవీ రిమోట్ తరంగాలను చూడగలిగేందుకు ఒక యానకం

అవసరమైంది. వాటికంటే సూక్ష్మంగా ఉన్న భూతములు, గ్రహములను చూసేందుకు మరికొంత మెగాపిక్సిల్స్ చూడగల్గే ఆధునాతన పరికరాలతో భవిష్యత్తులో చూడగలమేమో ఎందుకు అనుకోకూడదు? ఇంతకుముందు భూమి పల్లపరుపుగానే ఉంది అనే వారి లిస్టులో ప్రపంచ సంబంధముగా మేధావులు అనిపించుకున్నా సైంటిస్టులు కూడా ఉన్నారన్న విషయము మనము ఒక్కసారి సింహావలోకనం చేసుకుంటే మంచిది. తరువాత భూమి గుండ్రంగా ఉండటమే కాదు తిరుగుతోంది అని కూడా తెలిసింది. ఎట్లాగ? పరిశోధన వల్లన, అట్లాగే ప్రతీదీ హేతువాదం అనే కొడవళ్ళతో ఖండించడమే కాకుండా పరిశోధన అనే పరికరంతో పరిశీలించవచ్చును కదా! ఎప్పటికైనా ఈ సూక్ష్మములు ఉన్నవి అని పరిశోధనలు తెలుస్తుందని ఎందుకు ఊహించ కూడదు.

ఈ విషయాలను ఒక స్వామీజీ చెప్పటం ఏమిటి? అని మన పరిధిలో ఆలోచించకుండా, ఎట్లా చెప్పారా అని పాజిటివ్ దృక్పథముతో ఆలోచించకపోవటానికి మనమేమైనా బుద్ధి, బుర్ర తక్కువవాళ్ళమా? అని యోచించి మన పరిధి దాటి పరిశోధిస్తే తప్పేమిటి? ఇక పై అంశము దగ్గరకు వెళ్ళినట్లైన శ్రీ స్వామివారు, ఆ టవర్స్‌లో వాడిన ఇనుము కరుగుటకు విమానాల దాడినుండి వెలువడిన మంటలకు సంబంధము లేదు అనే విషయాన్ని చర్చిద్దాము. ఆయన మాట వాస్తవమే అనేందుకు స్టీవన్ జోన్స్ అనే భౌతికశాస్త్ర ప్రొఫెసర్ మాటలు ఆధారము అగుచున్నవి. ఆయన ఏమన్నారో ఆయన మాటలలోనే వినండి...

''It is impossible, says steven E.Jones Physics professor, for the towers to have collapsed from the collision of two aeroplanes, as jet fuel does not burn at temperatures hot enough to melt steel beams''

దీనికి తెలుగు అనువాదం చేస్తే ఇట్లు గలదు. **"టవర్స్ రెండు కూలిపోవుటకు విమానదాడియే కారణం కాదు. ఆ విమానము నుండి వచ్చే వేడికి ఎంతో దృఢంగా ఉన్న ఇనుప భీములు కరిగిపోవటం అనేది అసాధ్యం"**

ఇప్పుడు వారు చెప్పినదే కాకుండా ఎందరో ఇంజనీర్లు, పరిశోధకులు కూడా ఆ విషయమే చెప్తున్నారు. ప్రొఫెసర్ జేమ్స్ ఫెర్ట్‌జ్ James Fertzes అనే మేథావి ఇంధనం విమానాలనుండి వెలువడడం వలన ఈ ప్రమాదం జరుగలేదు. కొందరు చెప్తున్న ఆధారము హాస్యాస్పదంగా అసాధారణంగా ఉంది. దీనిని అమెరికన్ గవర్నమెంట్ ఈ దిశలో పరిశీలించుటకు దానికి టైమ్‌లేదు' అని వ్యంగ్యంగా చెప్పారు. దానిని ఆంగ్లములో ఆయన మాటలలోనే విందాము.

"Professor James Fertzes 65, says, the evidence is so over whelming, we do not Know how to deal it. but most Americans do not have time to talk at this"

అదే విధముగా Barnett అనే శాస్త్రవేత్త మరియు ఫైర్ ప్రొటెక్షన్ ఇంజనీర్ ఈ సంఘటనకు స్పందిస్తూ వారు చెప్తున్న ఇనుము కరిగిపోవుటం వలన టవర్స్ కూలిపోయాయి అనటం Bad Science అనే ఒక్క పదంతో మానవ మేథకు ఏదో అందనిది ఉందని చెప్పకనే చెప్పారు.

"Barnett, fire protection Engineer of Massachutts, calls such claims as "bad science". He said it is unsual for a steel structure to collapse from fire'' అని అన్నారు.

అదియునుగాక మనము కొంత పరిశోధించి చూసినట్లైన ఇనుము మరుగటం ప్రారంభమయ్యే Melting Point 1425–1540 ఇంత వేడి విమానాల దాడివలన జనించడం అసంభవం, లేదు లేదు విమానాల దాడివలన జనించిన మంటల వేడివలననే ఇనుము కరిగి భవనాలలో కొన్ని అంతస్థులు భూమిలోనికి కూరుకుపోయాయి అంటే భౌతిక శాస్త్రమును వికటాట్ట హాసము చేసినట్లుగునని మేధావులు తెలుసుకోవలెను. ఇటువంటి వారికి "20వ శతాబ్దపు ప్రాచీనులు" అని బిరుదు ఇవ్వాల్సి ఉంటుంది. లేదంటే ఇనుము కరిగే ఉష్ణోగ్రతను 1425–1540 నుండి వ్రాతపూర్వకంగా చాలా తగ్గించాల్సి ఉంటుంది మరి ఇదియా మన విజ్ఞానం? అని ఎవరైనా ప్రశ్నిస్తే జవాబు ఏమిటి? "త్రవ్వి తీస్తేనే వెలుగులోనికి వస్తాయి ఖనిజాలైనా, నిజాలైనా" త్రవ్వి తీయటం భూమిని కాదు మన బుద్ధిలోతును త్రవ్వాలి, అంతా నాకే తెలుసు అనే డా॥ మాండూక సిద్ధాంతాన్ని (కప్పకు నుయ్యే సముద్రం) విడనాడి వెతకాలి. అప్పుడు సామాన్య శాస్త్రమునకు, అసామాన్య శాస్త్రమునకు (సూపర్‌సైన్స్‌కు) బేధం తెలుస్తుంది. ఆ బేధాన్ని తెలిపే వారు ప్యాంటు, టక్, టై కట్టుకుని మేథావి డ్రస్‌లో చెప్తేగానీ వినలేని దౌర్భాగ్యములో మనము ఇప్పుడు ఉన్నాము. అంతేగానీ చెప్పేవాడు ఒక స్వామీజీ అనగానే పుస్తకాన్ని మడిచేస్తాము. అట్టలు నలిపేస్తాము, మూతులు ముడిచేస్తాము, బుద్ధిని మూసేస్తాము. ఇదీ మన నాగరిక స్టయిల్. మన లెక్కలో స్వామీజీ అంటే పురాణాలు, ప్రసంగాలు చెప్పేవాడు, రామాకృష్ణా అని అనుకునే వాడు అని మనము ముడివేసుకుని కూర్చున్నాము, కనుక అటువంటి వారు సైన్స్ కోణాన్ని, ఆధ్యాత్మికతతో చెప్తే మనకు, ప్రపంచానికి ఏవగింపు. ఎందుకు ఇలా జరగాలి, స్వామీజీ అయితేమాత్రము ప్రపంచ వింతల, విస్మయాలకు కారణాలు వెతకకూడదా? వాటిని వివరించకూడదా? స్వామీజీ అయితేనేం కాకపోతే నీకేం, విజ్ఞానము చెప్పేందుకు టక్, టై,

డ్రస్ వేసేవారే అని నీవేమైనా వారికి కాంట్రాక్ట్ ఇచ్చావా, టెండర్ పాడావా? అని ప్రశ్నించాల్సి ఉంటుంది? "కనుక ఎవరు చెప్పారనేది కాదు చెప్పింది రైటా కాదా! అనేది చూచుకోవాలి? విజ్ఞాన పరిధిలో యోచించి ఎన్నో అవిష్కరణలకు మూల కారకులైన సైంటిస్టులకు అభినందనలు. వారి ఆవిష్కరణలే లేకపోతే ఈ నాగరిక సౌకర్యాలే ఉండేవే కావు. ఆ విషయంలో వారిని కువిమర్శ చేయకూడదు. "శభాష్ మద్దెలగాడా అంటే ఐదువేళ్ళు బద్దలు కొట్టుకున్నాట్ట" ఈ సామెతలాగా విజ్ఞులు ప్రవర్తించకూడదు. మూలము ఒక్కటి లేకుండా ఇవేవీ జరగవు అనే సత్యాన్ని తెలుసుకున్న పెద్ద సైంటిస్టులనిపించుకున్న ఐజక్ న్యూటన్ మహాశయుడు, నీల్స్‌బోర్ మహాశయుడు, ఐన్‌స్టీన్ మహాశయుడు మొదలగువారు దేవుడొకడున్నాడు అని ఒప్పుదల కలిగి ఉండగా, ఈ రోజులలో కొందరు దేవుడు లేడు, దెయ్యం లేదని విర్రవీగి మిడిసిపడటం చూస్తుంటే ఈసర్లు (దీపం పురుగులు) కు రెక్కలు వచ్చినట్లుగా ఎగిరి ఎగిరి దీపంలో పడినట్లుగా అభివర్ణించాల్సి ఉంటుంది. "వినయం లేని మేథస్సు బెజ్జం లేని సూదివంటిది" అని కొందరు అర్థము చేసుకుంటే వారి విజ్ఞానము ఒక వెలుగు వెలగగలదు.

ప్రకృతి చాలా విచిత్రమైనది. ప్రకృతిలో ఎన్ని వింత గొలిపే సంఘటనలు శక్తులు ఉన్నాయో ఎవరికీ తెలియటం లేదు. విజ్ఞాన శాస్త్రం కనిపెట్టవలసిన విషయాలు ఇంకా ఎన్నో ఉన్నాయి. ప్రకృతి రహస్యాలలో మనము తెలుసుకున్నది బహు స్వల్పం. ఈ విషయాన్ని వైజ్ఞానికలు పరిశీలించాలి. బ్రహ్మవిద్యాశాస్త్రం తెలియనివారికి స్థూలమే కనిపిస్తుంది. కానీ దానివెనుక ఉండే సూక్ష్మమైన శక్తి కనిపించదు. ఆరవ శాస్త్రమైన బ్రహ్మవిద్యా శాస్త్రమును తెలియనివారు, సునామీకిగాని, భూకంపమునకు గానీ, ప్రకృతి వైపరీత్యమునకుగానీ, ఏ దానికిగానీ వివరమును చెప్పలేరు, కారణమునూ చెప్పలేరు.

భూకంపము వచ్చినప్పుడు ఆ సమయములలో వీడియో తీసిన వారున్నారు. ఆ వీడియో చిత్రములను చూస్తే కనిపించే దృశ్యములు మనలను కొంత ఆలోచింపజేసే విషయములుగా ఉంటాయి. మార్చి 11, 2011వ తేదీన జపాన్‌లో భూకంపము వచ్చినప్పుడు, ఒక ఆఫీస్‌లో ఆ సమయమునకు వీడియో కెమెరా ఆన్‌లో ఉండటం వలన అక్కడ దృశ్యములను చూడగలిగాము. టేబుల్స్ మీద కంప్యూటర్లు కదలడమూ, మిగతా సామాన్లు కదలడం కనిపిస్తున్నది. అది కదిలిన దానినిబట్టి ఆ భవనము కూడా ముందుకు వెనుకకు కదులుచున్నదని అర్థమగుచున్నది. అట్లు ఆ వస్తువులు ఊగటం చూసినట్లయిన, భూమి రెండు ప్రక్కలా అల్లాడినపుడే జరుగును. అయితే భూకంప పరిశోధకులు కొందరు భూమిలోపల ఎక్కడైనా ఖాళీ ప్రదేశమునుండి అది కూలిపోయినపుడు గానీ, రాతిగుండ్లమధ్య ఖాళీ ఉన్నప్పుడు అవి తొసిగిపోయి ఏర్పడు కదలిక చివరికి భూమిమీదకు రావటం భూకంపము అంటున్నారు. అలాగైతే వారు చెప్పు విధానముగా జరగాలంటే కదలికలు ఒకవైపే ఉండాలి అంతేగానీ రెండువైపులా ఉండకూడదు. అదియునుగాక భూమిలోతులో ఎక్కడో కదలిక ఏర్పడితే భూమిమీదకు వచ్చినప్పుడు వాటి తీవ్రత తగ్గిపోవాలి, అదియునుగాక ఎంతోకొంత ఆ కదలిక ఒకవైపుకే ఉండాలి. దీనివలన పరిశోధకులు చెప్పుమాటలు నిజమేనా!? అని ప్రశ్నార్థకమగుచున్నది. భూమిలో టెక్టోనిక్ ప్లేట్స్ వలననే భూకంపములు వస్తే, ఇంకా ఎన్ని ఉన్నాయి. భవిష్యత్తులో ఖచ్చితంగా ఎన్ని భూకంపాలు వస్తాయి? ముందు ఎన్ని ఖాళీస్థలములుండేవి? తరువాత ఎన్ని ఏర్పడ్డాయి? ఇంకా ఎన్ని ఖాళీ లేర్పడతాయి? ఈ విధముగా ఖాళీలు ఏర్పడకుండా భూకంపములు రాకుండా ఉండాలంటే ఎంతకాలము పడుతుంది? బహుశా ఇవన్నీ సమంజసమైన

ప్రశ్నలే అని అనుకుంటున్నాను. ఇవి అనాగరిక ప్రశ్నలు కాదు సూపర్ సైన్స్ ప్రశ్నలు. అందుకే పేరుపొందిన ULCA Seismologist David Jackson డేవిడ్ జాక్‌సన్ అనే శాస్త్రవేత్త భూకంపముల గురించి పరిశోధించడం అనేది "సంక్లిష్టతలోనికి నడవటంలాంటిది" అని అన్నారు.

"ULCA Seismologist David Jackson a leader of the chaoscamp, says in the field of earthquakes is ''walking upto complexity''.

ఆయన చెప్పిన మాటలననుసరించి భూకంపములు వచ్చుటకు ఇదే కారణమన్న సిద్ధాంతము ఇంకా తెలియదనే కదా! ఆయన మాటలలో ఆంతర్యము. మరి భూకంపము ఎక్కడ, ఎప్పుడు ఎంత రావాలనేది నిశ్చయించుకుని దేవుని ఆధీనములో భూతములే సూక్ష్మముగా చేస్తున్నవని ఎందుకు పరిశీలించకూడదు? అదే విధముగా సునామీల విషయానికి వస్తే వాటిలో కూడా కొన్ని ప్రశ్నలు వస్తున్నవి. సముద్రములో భూకంపము వస్తే దానిని సునామీ అంటున్నారు. అయితే భూకంపము వస్తే భూమిమీద భవనాలు పడిపోతున్నాయి. మరి సునామీ కొన్ని వందల కిలోమీటర్ల వేగముతో, నీరు 30 అడుగుల ఎత్తు వరకు లేచిందంటే, సముద్రము లోపల నుండి వచ్చే శక్తి, భూమిమీద భూకంపము వస్తే ఎందుకు అంత శక్తి కనిపించటం లేదు. బయట వచ్చు భూకంపములో బయట భూమి కృంగి పోవుచున్నదిగానీ, భూమిపైకి రావటం లేదు. సముద్రంలో భూమి కృంగిపోతే నీరు లోపలికి పోవాలిగానీ, పైకి ఎత్తుగా ఎందుకు లేస్తున్నదో? భవనములను కదలించు బలమును చూచిన తర్వాత, ఆ బలము కొంత నీటిని కదిలించవచ్చునుగానీ, నీటిని ఎత్తు లేపలేదు. అలాంటప్పుడు సముద్రములోని నీటికి అంత వేగము ఎలా వచ్చింది? అను విషయము

కూడా ప్రశ్నగానే మిగిలిపోగలదు. ఆధ్యాత్మిక కోణంలో ఈ ప్రశ్నలకు జవాబులు వెతకటమే శరణ్యమవుతుంది ఎప్పటికైనా అనేది నా అభిప్రాయము. ఇప్పుడు ఇది చదువుచున్న వారిలో కొందరికి సైన్స్‌ను తూలనాడుతున్నట్లు, శాస్త్రసాంకేతికతను దుయ్యబడుతున్నట్లుగా భావించి పొరపాటుపడుటకు అవకాశము కలదు. సైన్స్ అధ్యాపకునిగా విధులు నిర్వరిస్తున్న నేను సైన్స్ మేథను శ్లాఘించిన వారిలో నేనూ ఉన్నాను. నేను పరిశోధకులకు సామాన్య శాస్త్ర పరిధిలోనే ఉండక అసామాన్య శాస్త్రములోకి రమ్మనమని ఆహ్వానిస్తున్నాను తప్ప తప్పుగా ఎవరూ భావించవద్దు అని మనవి.

**శ్రీశ్రీశ్రీ ఆచార్య ప్రబోధానంద యోగీశ్వరుల వారు 1978 నుండి త్రైత సిద్ధాంతము** (THRAITHA THEORM) **అనే సిద్ధాంతముతో ఇప్పటికి వారి కలము నుండి 80 గ్రంథములు జాలువారినవి.** ఆ గ్రంథములు హేతువాదులకు, ప్రతీది మూఢనమ్మకం అని కొట్టివేసే నాస్తికవాదులకు గొడ్డలిపెట్టు వంటివి. ఆస్తికులకు ఆయన గ్రంథములు దేవుడెట్లు ఉండునో అని వాస్తవ త్రోవ చూపే ఆఖండ జ్ఞానదీపం వంటివి. వారి గ్రంథములు కుతర్కంతో అసూయతో చదివినా సరే, వారు తప్పక ఆయనెవరో తెలుసుకొని, విమర్శించే వారందరికీ కనువిప్పు కలుగునని నేను భరోసా ఇచ్చుచున్నాను. **"బెర్ముడా ట్రయాంగిల్"** అని పేరుగలిగిన భయంకరమైన ప్రదేశం యొక్క రహస్యాన్ని ఈనాటి వరకు ఎవ్వరూ ఛేదించలేకపోయారు. విజ్ఞాన శాస్త్రానికి తెలియని విషయము లేదని నమ్మే మేథావులు బెర్ముడా ట్రయాంగిల్ గూర్చి ఏమీ తేల్చలేకపోయారు.

అలాగే 'ఎగిరే పళ్ళాలు' అనేవి కట్టుకథలని కొందరు అంటున్నను నేటికీ వార్తా పత్రికలలో వార్తలు వస్తూనే ఉన్నాయి. 'ఎగిరే పళ్ళాలు'

flying saucer గా చెప్పుకునే సందర్భము 1878 నుండి వస్తున్ననూ, 1948 నుండి పరిశోధిస్తూనే ఉన్నారు. 1948 జనవరి 7వ తేదీన యేంటల్ అనే పైలట్ కెంటకీ నగరం మీదుగా తన ఫైటర్ విమానం పైన వెళ్తూ ఒక వింత ఆకారాన్ని వెంబడించగా అతని శవము విమానాశ్రయానికి 90 మైళ్ళ దూరంలో పడింది. ఈ విషయాలను మీరు డా॥ శ్రీ బి.వి పట్టాభిరామ్ గారు రచించిన "అద్భుత ప్రపంచము అతీంద్రియ శక్తులు" అనే పుస్తకాన్ని చదివితే తెలుస్తుంది. వాటిలోనుండే నేను మీ ముందు కొన్ని అంశాలు ఉంచుచున్నాను.

కెనెత్ ఆర్నాల్డ్ అనే పైలట్ తన సొంత ఖర్చుతో పరిశోధన చేసి, ఒకసారి తాను ఆకాశములో తొమ్మిది ఎగిరే వస్తువులను గమనించాననీ, వాటికి ఆకారాలు సైతము ఉంటాయని వివరించాడు. అది విన్న పైలట్లు, ఇన్వెస్టిగేషన్ చేసే ఆఫీసర్లు వెంటనే వారి విమానాలలో బయలుదేరి అతను చెప్పిన దిక్కుకు వెళ్ళారు. అక్కడ వారికి కళ్ళు జిగేల్‌మనిపించే పెద్ద వెలుగు కనపడింది. వీరు ధైర్యంగా తమ విమానాలను ముందుకు దూసుకు వెళ్తుండగా హఠాత్తుగా ఆ వెలుగు మాయమయింది. అప్పటినుండి అమెరికా విమానదళం ఫ్లయింగ్ సాసర్లు పరిశోధనకు పూనుకుంది. 1966 లో అమెరికాలో జరిపిన సర్వేలో అయిదు మిలియన్లకు పైగా జనాభా తాము ఫ్లయింగ్ సాసర్లు (ఎగిరే పళ్ళాలను) చూశామని చెప్పారు. మరి అంతమంది చెపుతుంటే నమ్మకుండా ఉండటం ఎలాగ? అని శాస్త్రజ్ఞులు తమ పరిశోధనలను తీవ్రతరం చేశారు.

చివరికి ఫ్లయింగ్ సాసర్ బ్యూరో అనే ప్రవేటు సంస్థ స్థాపకుడు ఆల్బర్ట్ కె. బెండర్ తమ నివేదికను ఏడేళ్ళ పాటు పరిశోధించి, చెప్పినది ఏమనగా! ఫ్లయింగ్ సాసర్లు నిజమేనని, అవి గ్రహాంతరవాసులు

ప్రయోగిస్తున్న వ్యోమనౌకలనీ, వారు మనుషులు కనబడగానే తిరిగి వెనక్కి వెళ్ళిపోతున్నారని వివరించారు. ఇప్పుడు ముందు ఇవేవీ లేవని కొట్టివేసిన వారు ఏమంటారు దీనికి? అయితే వీటి గురించి కూడా శ్రీశ్రీశ్రీ ఆచార్య ప్రబోధానంద యోగీశ్వర్లుగారు ఏ పరిశోధనలు చేయకుండానే ఎప్పుడో వీటి వివరణ ఇచ్చారు. ఆయనది అంతర్‌దృష్టి పరిశోధన. కనుక ఫ్లయింగ్ సాపర్స్ గూర్చి ఏమి చెప్పారో ఆయన మాటల్లోనే విందాము. "కొన్ని దేశములలో ఫ్లయింగ్ సాసర్స్‌ను చూచామనీ అవి తమ ప్రాంతములో ఆకాశమందు కనిపించాయని చాలామంది చెప్పగా విన్నాము. ఇంకా కొంతమంది ఫ్లయింగ్ సాసర్స్ దిగటం చూచామనీ అందులో నుండి ఏలియన్స్ దిగినారని చెప్పుచుందురు. అలా వారు చెప్పు మాటలు నిజమేనా? అని చూస్తే ఫ్లయింగ్ సాసర్స్ వేరు, ఏలియన్స్ వేరు అని తెలియుచున్నది. ఫ్లయింగ్ సాసర్స్ ఉన్నమాట నిజమే, అలాగే ఏలియన్స్ మాట నిజమే. అయితే ఫ్లయింగ్ సాసర్స్‌లో ఏలియన్స్ వచ్చారనుమాట పూర్తి అసత్యము. ఫ్లయింగ్ సాసర్స్ అనేక దేశములలో చూచి అవి గ్రహాంతర వాసుల (ఏలియన్స్) యొక్క వాహనాలు అనుకోవటం జరిగినది. వాస్తవానికి అవి వాహనములు కావు. ఖగోళములో కొన్నికోట్ల సంఖ్యలో చిన్నచిన్న గ్రహములు కలవు. చిన్న గ్రహములు కూడా స్థూలముగా ఎట్లుండినా, ఏ ఆకారముతో ఉండినా, సూక్ష్మముగా సజీవమైనవి. అటువంటి స్వల్ప గ్రహములలో ఒకరకమైనవి ఫ్లయింగ్ సాసర్స్ అనునవి. దేవుని పాలనలో భాగస్వాములై ఉన్నాయి. నిత్యమూ వచ్చి పోతున్నప్పటికీ బహు అరుదుగా మనుషులకు కనిపించి ఉండవచ్చును. వాటి ఉనికి మానవులకు తెలియుట కొరకు ఎప్పుడైనా కనిపించి ఉండవచ్చును. మనుషులకు పునర్జన్మలు ఉన్నాయి. అయినా అవి ఎవరికీ తెలియవు, అవి ఉన్నాయని తెలియుటకు



Dr. IAN Steven son

ఎప్పుడో ఎక్కడో ఒకచోట, ఎవరికో ఒకరికి పునర్జన్మ జ్ఞప్తికి వచ్చుచున్నది. అలా పునర్జన్మ జ్ఞప్తి వచ్చిన వాడు తన పూర్వజన్మ వృత్తాంతమును చెప్పుటయూ, దానిని విచారరించితే అంతా నిజమని తెలియుటయూ జరుగుచున్నది. అలా జరుగుట వలన పునర్జన్మలు నిజమని తెలియుచున్నది." పునర్జన్మల గూర్చి పరిశోధించి వాస్తవమని వర్జీనియా యూనివర్సిటీ ప్రొఫెసర్ ఐన్ స్టీవన్‌సన్ Dr. IAN Steven son అనే శాస్త్రవేత్త అన్ని దేశాలలో 40 సంవత్సరాలు పాటు పరిశోధించి 3000 కేసులను హేతుబద్ధతతో పరిశోధించి పునర్జన్మలు వాస్తవమైనవి అని తేల్చి చెప్పాడు. దీనిని కూడా మేము ఖండించగలము అని హేతువాదులైన కొందరు ప్రశ్నించవచ్చును. వారు వ్రాసిన 6 వాల్యూమ్ బుక్స్ వాస్తవము కాదు అని శాస్త్రబద్ధంగా నిరూపించగలరా? ఆయనను, ఆయన పరిశోధనను మేధావులు కాదనగలరా?

గ్రహాంతరవాసులు (ఏలియన్స్) ఉన్నారా? అను ప్రశ్నకు ఉన్నారనియే సమాధానము చెప్పుచున్నారు శ్రీశ్రీశ్రీ ఆచార్య ప్రబోధానంద యోగీశ్వరుల వారు "ఎరిగే పళ్ళములు ఏ విధముగా భూమిమీద కనిపించినవో, గ్రహాంతర వాసులనబడు వారు కూడా ఆ విధముగానే అక్కడక్కడ కొందరు చెప్పుచున్నారు. మీరు ఏ పరిశోధన చేసి చెప్పుచున్నారని మమ్ములను ఎవరైనా అడిగినా, మేము దానికి సమాధానముగా సూపర్‌సైన్స్‌ను తెలుసుకుంటే ప్రపంచములో మేధావులు, శాస్త్రజ్ఞులు చెప్పలేని విషయములను చెప్పవచ్చునని కూడా తెలిపాము. ఏలియన్స్ అనీ లేక గ్రహాంతర వాసులుగా చెప్పబడుచున్న వారు నిజముగా ఉన్నారని మేము కూడా

అంటున్నాము. అయితే గ్రహాంతర వాసులుగా పేరుపెట్టి ఎవరినైతే అంటున్నామో వారు నిజముగా గ్రహాంతర వాసులు కాదు. భూగోళము మీద కాకుండా వేరే గ్రహము మీద నుండి వచ్చినారు అనుకొని, ఏలియన్స్‌ను గ్రహాంతర వాసులని అంటున్నాము. వాస్తవానికి ఏలియన్స్ అనుబడు వారు ఇతర గ్రహవాసులు కాదు. వారికంటూ ఏ గ్రహమూ ప్రత్యేకముగా లేదు. వారు భూమండలమును ఆశ్రయించుకునే ఉన్నారు. మనుషులు నివాసముగల భూమిమీదనే ఉన్నారు. కావున గ్రహాంతర వాసులు గాదు. ఒక విధముగా వారిని గృహాంతర వాసులనియే చెప్పాలి. ఏలియన్స్ అనబడువారు కూడా దేవుని పాలనలో పాత్రకల్గిన వారే. వారు అదృశ్య రూపములో అన్నిచోట్ల గలరు." ఇదండీ శ్రీ స్వామివారు ఏలియన్స్ గూర్చి చెప్పినదాంట్లో సంక్షిప్త సమాచారము. పూర్తి సమాచారమునకు **"త్రైతాకార రహస్యము"** అనే గ్రంథమును పాఠకులు చదువగలరు.

అదే విధముగా "క్రాప్ సర్కిల్స్" అనగా గోధుమలాంటి పంట భూముల్లో అకస్మాత్తుగా వివిధ ఆకారాలతో ఆ పంటను సర్దటం అనే క్రియ దీనిని పరిశోధించిన శాస్త్రవేత్తలు అవి ఎట్లు జరుగుచున్నవో అర్థము కావటం లేదు. వాటి ఆకారాలు లెక్కలో ఏ జ్యామిట్రీకీ అందవు అంటున్నారు వాటిని పరిశోధించిన శాస్త్రవేత్తలు. క్రాప్ సర్కిల్స్ ఎక్కువగా పరిశోధించిన వారిలో ఫ్రాన్సిన్ బ్లేక్ Francine Blake కెనడాకు చెందినవారు 1987వ సంవత్సరములో ఎంతో పరిశోధన చేసి, అవి మానవులు ఎవ్వరూ ఆ విధముగా చేయలేరని ఖచ్చితంగా ఏలియన్స్‌లాంటి వారి పనే అని నిర్ధారించారు. ఆ విధంగా చేయాలని ప్రయత్నించిన మానవులు ఎంతో ప్రయాసపడితేగానీ ఆ చిత్రములను పంటపొలాలలో చేయలేకపోయారు. రాత్రికి రాత్రే ఏర్పడిన ఆకారములు మనుషుల చేత చేయబడినవి కావని

తెలిసిపోయింది. అందువలన కొన్ని నిమిషములలో ఎవరికీ తెలియకుండా ఏర్పడిన ఆకారములు మానవ సృష్ఠి కాదని తేలిపోయింది. అయినా అవి ఎలా ఏర్పడుచున్నవి? వాటిని ఏ శక్తి తయారు చేయుచున్నదను ప్రశ్న ప్రశ్నగానే మిగిలిపోయింది. క్రాప్‌సర్కిల్స్ అను పేరుతో పిలువబడు ఆకారములను గురించి నేషనల్ జియోగ్రఫి టీవీ ఛానల్ True Stories అను పేరుతో చూపించిన ప్రోగ్రామ్‌లో క్రాప్‌సర్కిల్స్ ఒక మిస్టరీగానే ఉన్నవని చెప్పడము జరిగినది. ఎవరికీ వాటి విషయము తెలియకున్నా శ్రీశ్రీశ్రీ ఆచార్య ప్రబోధానంద యోగీశ్వరుల వారు, బెర్ముడా ట్రయాంగిల్ పైన ఉన్న శక్తిని తాకి ఉత్తేజితమైన మేఘములే ఆ పనిని చేయుచున్నవని చెప్పారు. ఈ క్రాప్‌సర్కిల్స్ పైన ఆకాశమునుండి చూచువారికే అందముగా కనిపించును. ఆ బొమ్మలను మీరు Google Search లో Crop Circles అని టైప్ చేసి అంతర్జాలంలో చూడవచ్చు లేదా **"త్రైతాకార రహస్యము"** అనే శీర్షికతో శ్రీ ఆచార్య ప్రబోధానంద యోగీశ్వరులు వారు రచించిన గ్రంథములో 30 ఆకారాలతో ఉన్న చిత్రములను చూడవచ్చును. ఆ బొమ్మలలో కొన్ని మూడు చంద్రవంక ఆకారములు, మూడు గుండ్రని ఆకారములు కనిపిస్తున్నవి. ఆ బొమ్మలలో మూడు సంఖ్య ఎక్కువ కనిపించడము వలన జ్ఞాన సంబంధమైన గుర్తులని తెలియు చున్నవి. పెన్ను తీసుకుని, పేపరు మీద మనము వేయలేని ఆకారములను కూడా మైదానములో గోధుమ గడ్డిమీద వేయడం ఆశ్చర్యకర విషయమే, అయినా మన విజ్ఞానులు వాటి వివరము చెప్పలేకపోవడము చోద్యమే. మనము సైన్సును రెండు రకములుగా చెప్పుకోవాలి. ప్రపంచ జ్ఞానమునకు సంబంధించిన సైన్స్, పరమాత్మ జ్ఞానమునకు సంబంధించిన సైన్స్ అని రెండు రకములు ఉన్నాయి. పరమాత్మ జ్ఞానమునకు సంబంధించిన సైన్సును

సూపర్ సైన్స్ అంటాము. ప్రజలకు ఇంతవరకు తెలిసినది సాధారణ సైన్స్ మాత్రమే దానినే సామాన్య శాస్త్రము అంటున్నాము. ప్రజలకు ఇంతవరకు తెలిసిన సైన్సు ఆధారముతో, దైవశక్తికి సంబంధించిన దానిని వివరముగా తెలుసుకొనుటకు వీలుపడదు. అందువలన దైవశక్తితో కూడుకొన్న బెర్ముడా ట్రయాంగిల్ గురించి, క్రాప్‌సర్కిల్స్ గురించిగానీ, ఫ్లయింగ్ సాసర్స్ (ఎగిరే పళ్ళాలు) గురించిగానీ, ఏలియన్స్ (గ్రహాంతర వాసులు)ను గురించిగానీ, పునర్జన్మల గురించి గానీ, తాత్కాలిక మరణములు, కాల మరణాలు, అకాల మరణాల వ్యత్యాసము గురించిగానీ తెలియలేక పోయారు. అసలు తాత్కాలిక మరణం ఒకటుందనిగానీ, దానివలన చనిపోయాడని మేధావులు నిర్ణయించిన తరువాత, కూడా కొన్ని గంటలకు మరలా బ్రతికే సంఘటనలు రోజూ ఎక్కడో ఒక దగ్గర జరుగుతూనే ఉన్ననూ, దాని వివరము తెలియదు. పుట్టిన బిడ్డకు ప్రాణం లేదని విసిరిన తరువాత మరలా వారు ఎట్లు ప్రాణమొచ్చి, ఏడ్చుచున్నారో ఇంకా మన సైన్స్ మేధకు అందలేదని ఒప్పుకోవలసిందే! ఇక్కడ సైన్స్‌ను, సైన్స్ మేధావులను నేను అవమానించటం లేదు అని మీరు గమనించాలి. సైన్స్‌కు ఒక పరిధి ఉంది అని మాత్రమే నా అభిప్రాయము. ప్రపంచములో ఉన్న మేధావులందరూ వీటి వెనుక దైవశక్తి ఉంది అనే విశ్వసించే పరిశోధనలు జరుగవని ఎందుకు అనుకోకూడదు.

అదే విధంగా ఈ మధ్య వరుసగా చేపల వర్షములు పడినట్లు వార్తాపత్రికలలో వార్తలు వచ్చాయి అందరూ చూసే ఉంటారు. అలా అవి వర్షించుటకు గల కారణాలను ఏదో ఏదో కారణాలను చెప్తున్నారు గానీ సరైన సిద్ధాంతము మాత్రము లేదు అనేది నా అభిప్రాయం, ఈ మధ్యనే

ఒక సైంటిస్టు అయిన మోరిస్ కె.జెసిఫ్, ఆయన ఈ చేపల వర్షముల గురించి ఏమంటున్నాడో ఆయన మాటలలోనే...

How could a tornado pickup only one type of fish and cast it some where? టోర్నడోలు ఈ చేపల వర్షములకు కారణమైతే ఏ విధంగా నీటినుండి తీసుకుంటున్నాయి. వర్షించేటప్పుడు ఒకే రకమైన చేపలే గుంపులుగా పడతాయి తప్ప రకరకముల చేపలు పడటం లేదు. ఒక్క రకాన్నే ఎలా వర్షించేటట్లు విభజన ఎట్లు జరుగుచున్నదని" పై వాక్యముల సారాంశము. కానీ టోర్నడోలు ప్రతీ రోజూ ఏర్పడం లేదు కదా! కనుక దీనికి కారణం మేఘములే అని అంటే మీరు నువ్వుతారని తెలుసు, వాటర్ సైకిల్‌కి బదులుగా సముద్రములో నీరు పైకి వాటర్ స్పౌట్ ద్వారా వెళ్తున్నది. తిరిగి వచ్చేటప్పుడు వరదలై పొంగినా ఇంకా నీరు మేఘములలో కలదు అంటే వాటర్ స్పౌట్ అనే ప్రక్రియ ద్వారా మేఘములే ఆ నీటిని లాగుకొని పైకి తీసుకువెళ్తున్నవి అంటే ఏకంగా వాంతే చేసుకొన్న చేసుకుందురు. అందుకే శ్రీశ్రీశ్రీ ఆచార్య ప్రబోధానంద యోగీశ్వరులు వారు చెప్పిన విషయాలు కొందరికి జీర్ణము కావు, కొందరికి జీర్ణముగాక వాంతి కూడా అయిననూ, వందకు వంద శాతం అవన్నియూ వాస్తవమని ముందు తరాల సైంటిస్ట్‌లు కనుక్కోరని మీకేమి నమ్మకం? అని ప్రశ్నిస్తు న్నాము. వీటి వివరము కొరకు శ్రీయోగీశ్వరు వారు వ్రాసిన **"దయ్యాల-భూతాల యదార్థ సంఘటలనలు"** మరియు RBDBS ప్రచురణ అయిన "త్రైత సిద్ధాంత పరిశీలన" గ్రంథములు చదివినచో మేఘముల పని తీరు తెలియును. ఈ మధ్య వార్తాపత్రికలలో చేపలు మరియు కప్పల వర్షములు పడినట్లు వచ్చిన సమాచారమును, చిత్రములను చూడండి...

# చేపల జల్లులు–కురిసిన కప్పలు

*(ఈనాడు హైదరాబాద్ ఆదివారం 25 జూలై 2010, 28వ పేజీలో)*

వర్షంతోపాటు వడగళ్ళు పడితే సంబరపడతారు. మరి చేపలు, కప్పలు కూడా పడితే; అవే కాదు నాణాలు, పిజ్జాలు కూడా పడ్డ సంగతి తెలుసా? అవే వింత వానలు.

1) అమెరికాలో అలబామా రాష్ట్రంలో ఓ కుటుంబమంతా కలిసి కారులో వెళ్తోంది. అకస్మాత్తుగా ఆకాశంలో ఓ చోట నల్లని మబ్బులు కమ్ముకుని వాన పడింది. దాంతో పాటు దబదబమంటూ చేపలు కురిశాయి పైగా అవి బ్రతికున్నవే!

2) సెర్బియా దేశంలో 2005లో కొన్ని ప్రాంతాలలో ప్రజలు హఠాత్తుగా ఇళ్ళలోకి పరుగులు తీసారు. ఎందుకో తెలుసా! వడగళ్ళలాగా చిన్న కప్పలు కురవడం ప్రారంభించాయి.

3) అర్జెంటీనాలోని ఓ ప్రాంతంలో 2007 ఏప్రిల్ 6న సాలీళ్ళ వర్షం కురిసింది. ఆ వానని ఒకతను ఫొటో తీశాడు కూడా!

4) భారత దేశంలో కేరళలో 2001లో ఎర్రరంగు వర్షం కురిసింది. దాన్ని 'బ్లడ్ రెయిన్' (రక్తపు వాన) అని పిలిచారు.

5) గుజరాత్‌లో బాన్‌వాడ్‌లో, 2009 అక్టోబర్ 24న చేపల వర్షం కురిసింది.

6) కాలిఫోర్నియా 1869 ఆగష్టు 1న ఏదో జంతువుకు చెందిన శరీర భాగాలు కురిశాయి.

7) ఇంగ్లాండ్‌లో 1894లో జెల్లీఫిష్‌లు వానలో రాలాయి.

8) ఇంగ్లాండ్‌లో 1881లో హెర్మిట్ పీతలు వందలకొద్దీ వానలో రాలాయి.


9) ఇంగ్లాండ్‌లో 1982 మే 28న నాణాల వాన కురిసింది.

మాంట్రియల్ అనే ఊరిలో 1857లో బల్లుల వర్షం పడింది. హోండురస్

దేశంలో ప్రతీ ఏడాది మే–జూలై నెలల మధ్య చేపల వాన కురుస్తుంది. వాటిని వండుకుని తింటారు కూడా.

ప్రత్యక్షముగా క్రిందపడిన ఇన్ని వస్తువులు ఆవిరైపోలేదు కదా! ఈ మధ్య అనగా 2014–2015 అక్కడక్కడా పడిన చేపల వర్షముల సమాచారము యొక్క పేపర్ క్లిప్పింగ్‌లను తర్వాత పేజీలలో చూడవచ్చును.

**1) ఆకాశం నుంచి ఊడిపడ్డ రాకాసి చేపలు !** *(ఈనాడు - 13-06-2015)*



వాషింగ్టన్ : అలస్కా నగరమైన ఫెయిర్‌బ్యాంక్స్‌లో అడుగు పొడవున్న ఆర్కిటిక్ లాంపెరీ చేపలు ఆకాశం నుంచి పడుతున్నాయి. పెద్ద సంఖ్యలో ఉన్న పళ్ళతో చేపలనే ఆహారంగా తీసుకునే వీటిని పట్టుకోవటం చాలా కష్టం. వాణిజ్య ప్రాంతాల్లోనూ వీటిని అమ్మరు. ఈ వారంలో నాలుగుసార్లు ఈ చేపలు వానలో పైనుంచి పడ్డాయని అలస్కా న్యూస్‌మైనర్ తెలిపింది. రాకాసి, రక్తపిపాసి చేపలు, ఆకాశం నుండి ఊడిపడుతున్నాయని ప్రజలు చెప్పుకొంటున్నారని మైనర్ పేర్కొంది. టోర్నడోల్లాంటి భయంకర తుఫానులు నదుల పక్కనుంచి వెళ్ళినప్పుడు, ఇలాంటి చేపలు పరిసరాల్లోకి శిథిలాలతో పాటు ఎగిరిపడుతుంటాయి. కానీ ఈ ప్రాంతంలో అలాంటి తుఫానులు కూడా రాలేదు. దీనిపై అలస్కా మత్స్య విభాగం స్పందిస్తూ, సముద్రపు పక్షులు వీటిని నోటితో కరుచుకుని వెళ్తుంటే జారిపడి ఉండొచ్చని వివరించింది.

**2. ఆకాశం నుంచి రాలిన చేపలు !** *(సాక్షి - 23-07-2015)*



రామవరప్పాడు :- ఎడతెరిపిలేకుండా కురుస్తున్న వర్షానికి విజయవాడ శివారు రామవరప్పాడులో ఆకాశం నుంచి చేపలు పడ్డాయి. గ్రామంలోని పిన్నమనేని హైట్ అపార్టుమెంట్ సమీపంలో ఈ సంఘటన చోటు చేసుకుంది. బుధవారం ఉదయం నిద్ర లేచేసరికి జీవం ఉన్న చిన్న చిన్న చేపలు పరిసరాల్లో పడి ఉన్నాయని స్థానికులు చెబుతున్నారు. రాత్రి కురిసిన వర్షానికి చేపలు పడి ఉంటాయని భావిస్తున్నారు. స్థానికులు వీటిని చూడటానికి ఎగబడ్డారు.

**3) చేపల వాన..** *(సాక్షి - 19-08-2015)*



గుంటూరు జిల్లా నరసరావు పేట మండలంలో సోమవారం రాత్రి భారీ వర్షం కురిసింది. పెట్లూరివారిపాలెం, కాకాని గ్రామాల్లో కుండపోతగా వర్షం కురవడంతో పంటపొలాల్లో నీళ్ళు నిలిచి పోయాయి. మంగళ వారం ఉదయం పొలాలకు వెళ్ళిన రైతులకు నిలిచిన వర్షం నీటిలో చేపలు కనిపించాయి. ఈ విషయం ఆయా గ్రామాల రైతులకు తెలియడంతో పొలాల్లో చేపల వేట ప్రారంభించారు. రాత్రి కురిసిన వర్షానికి ఆకాశం నుంచి చేపలు పడ్డాయని స్థానికులు చెప్పారు.

**4) వానా మీనా వల్లప్పు..!** (*21-06-2015 సాక్షి ఆదివారం*)

- ఒక్కొక్క చేప బరువు 2 నుంచి 6 కిలోలు
- నందిగామ, కంకిపాడు మండలాల్లో చేపలు లభ్యం



నందిగామ మండల పరిధిలోని ఏటిపట్టు గ్రామాల పరిధిలోని పొలాల్లో లభ్యమైన చేపలు. (ఇన్‌సెట్‌లో) కంకిపాడు మండలం కందలంపాడులో దొరికిన భారీ చేపను చూపుతున్న స్థానికుడు

సాక్షి, విజయవాడ : కృష్ణాజిల్లాలోని కొన్ని ప్రాంతాల్లో ఆకాశం నుంచి చేపల వర్షం కురుస్తోంది. నందిగామ మండలంలోని కొన్ని పొలాల్లో శుక్రవారం చేపలు లభ్యమైన విషయం విదితమే. శనివారం నందిగావు మండలంలోని ఏటిపట్టు గ్రామాలైన గోళ్ళమూడి, రుద్రవరం, మాగల్లు, దాములూరు, పల్లగిరి గ్రామాల్లోనూ, కంకిపాడు మండలం కందలంపాడు గ్రామంలోని పంట పొలాల్లోనూ చేపల వర్షం కురిసింది. కందల పాడులో కుందేరు గ్రామా నికి చెందిన మరీదు శ్రీను, అతని సోదరుడికి శనివారం తెల్లవారు జామున పొలం నీటిలో చేపల అలజడి వినిపించింది. స్థానికులు అందులోకి దిగి చేపలను పట్టుకున్నారు. ఒక్కొక్క చేప బరువు సుమారు 2 నుంచి 6 కిలోల వరకు ఉంది.

**చెరువుల్లోని చేపలేనంటున్న స్థానికులు :** నందిగామ మండలంలోని గ్రామాలు ఏటి ఒడ్డున ఉన్నాయి. దీంతో వర్షపు నీటికి ఏటిలోని చేపలు కొట్టుకొచ్చి ఉండొచ్చని స్థానికులు చెబుతున్నారు. కంకిపాడు మండలం కందలంపాడులోనూ పొలాలకు చేరువలోనే చేపల చెరువులున్నాయి. అక్కడికి

ఒకటిన్నర కి.మీ. దూరంలో రైవస్ కాల్వ కూడా ఉంది. వీటిలోని చేపలు కొట్టుకొచ్చి ఉండొచ్చని స్థానికులు భావిస్తున్నారు. ఆకాశం నుంచి పడి ఉంటే అవి నివాసాలు, రహదారులపై కనపడాలని, పొలాల్లోనే ఎందుకు పడుతున్నాయని మరికొందరు ప్రశ్నిస్తున్నారు. చెరువులు, ఏరుల్లో నీరు ఎక్కువైనప్పుడు పల్లపు ప్రాంతాల్లోకి వెళ్లడం సహజమని వారంటున్నారు.

**సుడిగాలికి రావొచ్చు :** పెద్ద పెద్ద సుడిగాలులు వచ్చినప్పుడు చెరువుల్లోనూ, కాల్వలలోనూ ఉన్న చేపలు గాలికి పైకి లేచే అవకాశం ఉంది. సుడిగాలి తీవ్రతతగ్గి చేపల బరువు పెరిగినప్పుడు అవి కింద పడిపోయే అవకాశముంది. అంతే తప్ప ఆకాశంలోంచి కొత్తగా చేపలు పడే అవకాశం ఉండదు. కేవలం చేపల చెరువులు కాల్వలు, ఏటి ఒడ్డు ప్రాంతాల్లోనే ఇటువంటి ఘటనలు జరుగుతుంటాయి.

-పి. సురేష్, మత్స్యశాఖ అభివృద్ధి అధికారి

9/5/16 - ఈనాడు

## వర్షంతోపాటు పడిన పసుపు రంగు కప్పలు!

9/5/16

నందిగామ, న్యూస్‌టుడే: కృష్ణా జిల్లా నందిగామలో మంగళవారం అర్ధరాత్రి ఒంటి గంట సమయంలో ఉరుములు మెరుపులతో కూడిన వర్షంతో పాటు ఆకాశం నుంచి కప్పలు పడ్డాయి. స్థానిక ఏడు, ఎనిమిది వార్డుల పరిధిలో ఇవి కనిపించాయి. గత ఏడాది ఇదే మండలం గోళ్లమూడిలో కూడా ఇలాగే జరిగింది. ఇలా ఆకాశం నుంచి చేపలు, కప్పలు పడటం అరుదుగా జరుగుతుంటుందని అప్పట్లో వాతావరణ శాఖ నిపుణులు తెలిపారు. దీనికి బలమైన సుడుగాలులతోపాటు భూమిపై ఉన్న చెరువులు, ఏర్లు, వాగుల నుంచి చేపలు, కప్పలు ఆకాశంలోకి వెళ్తాయని, తిరిగి మేఘాలు వర్షించినప్పుడు ఇవి కిందకు పడతాయని చెప్పారు.



నందిగామలో ఆకాశం నుంచి వర్షంతోపాటు పడిన పసుపురంగు కప్పలు

**5) పంట చేలల్లో చేపల వర్షం : ( *17-08-2015 సాక్షి*)**

గుంటూరు జిల్లా నగరం మండలం కారంకివారిపాలెంల శివారు ఉయ్యూరువారి పాలెం పొలాల్లో శనివారం రాత్రి చేపల వర్షం కురిసింది. పొలాల్లో చేపలు ఎగురుతుండటాన్ని ఆదివారం ఉదయం ఒకరిద్దరు గమనించారు. క్షణాల్లో ఈ వార్త గ్రామమంతా పాకింది. గ్రామస్తులు పెద్ద సంఖ్యలో పొలానికి పరుగులు తీశారు. కర్రలతో కొట్టి దొరికిన చేపల్ని తెచ్చుకున్నారు. గ్రామంలో ఎక్కువ ఇళ్లవద్ద ఆదివారం చేపల కూర ఘుమఘుమలాడింది.





**6) నల్గొండజిల్లాలో చేపల వర్షం : (*21-08-2015 సాక్షి శుక్రవారం*)**

నల్లగొండ జిల్లా దామచర్ల మండలం కేంద్రం శివారులోని వీరభద్రాపురంలో చేపల వర్షం కురిసింది. బుధవారం రాత్రినుంచి దామర చర్లలో కుండపోత వాన పడింది. దీంతో ఆకాశం నుంచి పావుకిలో నుంచి కేజీ బరువుగల చేపలు పొలాల్లో పడ్డాయి. విషయం తెలుసుకున్న గ్రామస్తులు వలలు, కర్రలతో చేపలను వేటాడారు. కొర్రమేను, వాలుగ రకం చేపలు దొరికనట్లు గ్రామస్తులు తెలిపారు. దామరచర్లలో గతంలో ఎన్నడూ ఈ తరహా సంఘటన చోటు చేసుకోలేదని చెబుతున్నారు.



**7) ఈపూరులో చేపలవాన...** *( 08-09-2015 సాక్షి ఆదివారం)*

ఈపూరు : గుంటూరు జిల్లా ఈపూరులో సోమవారం ఉదయం కురిసిన వర్షంతోపాటు చేపలు పడ్డాయి. మండల కేంద్రంలో పోలీస్ స్టేషన్ సమీపంలో ఉన్న పొలాల్లో చేపలను స్థానికులు గుర్తించారు. కొందరు వీటిని తెచ్చుకున్నారు. ఈ చేపల్ని స్థానికులు ఆశ్చర్యంగా చూశారు.



అదే విధముగా మరియొక అంశమును పరిశీలించినచో గత సంవత్సరా అనగా నవంబర్ 2వ తేదీ 2015 సంవత్సరములో వింతైన సంఘటన జరిగింది. దాని సమాచారాన్ని The Hans Inida పత్రికలో వచ్చిన సమాచారాన్ని చదవండి. అన్ని వార్తాపత్రికలు ప్రచురించారు. అంతర్జాలలో కూడా ఉంది. అదేదో ఒక్కసారి చూద్దాం.

2nd November

# Oldest tree in UK undergoing sex change

**London (PTI):** The oldest tree in Britain - a male tree which is estimated to be between 3,000 and 5,000 years old - may be undergoing a sex change, say researchers who found that part of it is turning female.



*The Fortingall Yew in Perthshire*

The Fortingall Yew in Perthshire is regarded as a male tree because it produces pollen – unlike female yews, which produce distinctive seed-bearing red berries. However, botanists found three red berries on a branch of the yew this year, which indicated that at least part of the male tree is becoming female. "Yews are normally either male or female and in autumn and winter sexing yews is generally easy," said Max Coleman, of the Royal Botanic Garden Edinburgh, who spotted the berries. "Males have small spherical structures that release clouds of pollen when they mature. Females hold bright red berries from autumn into winter," Coleman told 'The Telegraph'. "It was, therefore, quite a surprise to me to find a group of three ripe red berries on the Fortingall Yew this October when the rest of the tree was clearly male," Coleman said.

Coleman said while it may seem "odd", it was not unheard of for yews – and other conifers that have different sexes – to switch sex. "Normally this switch occurs on part of the crown rather than the entire tree changing sex," he said. "In the Fortingall Yew it seems that one small branch in the outer part of the crown has switched and now behaves as female," he said.

ఈ విషయాన్ని తెలుగులో అనువాదము చేసినచో ఇట్లు గలదు. “బ్రిటన్ ఇప్పటికి 3000–5000 సంవత్సరాల పూర్వంనుండి ఈ చెట్టు గలదు. అయితే అప్పటినుండి అది ఒక మగ చెట్టు అనగా కాయలు, పూవ్వులు కానీ ఉండవని అర్థము. అయితే పరాగ రేణువులు అనగా మగజాతి చెట్లు వెదజల్లేది అన్నమాట. అయితే 5000 సంవత్సరాలనుండి మగజాతి వృక్షంగా ఉన్న ఈ వృక్షం ఒక్కసారిగా ఫిమేల్ స్త్రీజాతి మొక్కగా మారి పూవులు, కాయలు (బెర్రీన్) కాస్తున్నట్లుగా Maxcoloman మాక్స్‌కోల్ మాన్ అనే శాస్త్రవేత్త దీనిని కనుగొని ఆశ్చర్యపోయాడు. ఈయన ‘రోయల్ బొటానికల్ గార్డన్ ఈడన్‌బర్గ్’ లో విధులు నిర్వరిస్తున్నారు. ఈ విధముగా జరుగుటకు శాస్త్ర సంబంధముగా అవకాశము లేదుకానీ ఎట్లు సెక్స్ మార్పిడి జరిగిపోయిందో అర్థము కావటం లేదు అని వారు అంటున్నారు. మరి ఇది ఆశ్చర్యకరమైన సంఘటనే కదా! దీనికి ఏ పరిశోధనా చేయకుంబా ఆ విధంగా జరగొచ్చు అని ఎవరైనా అంటే మనము నమ్మదుము. ఇప్పుడు నాకు భగవద్గీతలో **“అహం బీజప్రదః పితాః”** అనే శ్లోకం గుర్తుకు వస్తున్నది. అనగా ఈ విశ్వానికి అంతటికీ నేను బీజదాతనైన తండ్రిని అని. ఆయన తల్చుకుంటే స్త్రీ, పురుష సంయోగం అవసరము లేకుండానే జీవులను జన్మింప చేయగలడు. ఈ విషయం శాస్త్రవేత్తలు కూడా నిర్ధారించారు. స్త్రీకి, పురుష సంయోగం ప్రకృతి, పురుషులు (పరమాత్మల వలననే జీవులు పుడుచున్నారు) అని అనేందుకు నమునా మాత్రమే! అందరికీ తండ్రి పరమాత్మ, తల్లి ప్రకృతి. వీరిద్దరి క్రీడయే ఈ జగతి. కానీ బాహ్యంగా కనిపించరు అంతే తేడా! ప్రపంచానికి కారణం ఒకటుంది ఆ ఒక్కటి నుండే ఇదంతా వచ్చింది అని ఆధునిక శాస్త్రవేత్తలు కనుగొన్నారు. దానికి వారు పాన్‌స్పర్మియా Pansparmiya అని నామకరణం చేశారు. క్వాంటమ్

మెకానిక్స్ శాస్త్రవేత్తలు దానినే శక్తి నుండే పదార్థం వచ్చును అని అన్నారు అంటే కనుక మనకు అంతుపట్టని వైజ్ఞానిక కోణం చాలా ఉంది. దానికి ఆధ్యాత్మికత అనే సూక్ష్మదర్శిణి లేకుండా సమాధానాలు దొరకవని గ్రహించి ఈ విశ్వాన్నంతటికీ దేవుడే కారణమని విశ్వసించే సమయము ఆసన్నమవుతున్నదని భావిస్తూ ముగిస్తున్నాను.

ఇట్లు

ఓ భక్త పరమాణువు

**ఆరవెల్లి ధన్వంత్రీ ఆచార్యులు**

(జీవ రసాయన శాస్త్ర అధ్యాపకులు)


తప్పక చదవండి ! ప్రథమ దైవగ్రంథము చదివించండి !!

# త్రైత సిద్ధాంత భగవద్గీత

**(578 శ్లోకములతో)**

వెల:420/-

త్రిమత ఏకైక గురువు, త్రైత సిద్ధాంత ఆదికర్త

**శ్రీశ్రీశ్రీ ఆచార్య ప్రబోధానంద యోగీశ్వరులు**

ఆధ్యాత్మికరంగములో సంచలనాత్మకమైనది, విజ్ఞాన రంగములో విప్లవాత్మకమైనది. 5000 సంవత్సరముల నుండి తెలియని దైవరహస్యము లన్నియూ ఈ గ్రంథములో బయల్పడినవి. జీవాత్మ, పరమాత్మ, మధ్యలో మూడవదైన ఆత్మ ఏమిటో, దాని పనితనము ఏమిటో తెలిపిన త్రైత సిద్ధాంతముతో కూడుకొన్న భగవద్గీత ఇది. ఈ భగవద్గీత అద్వైత, విశిష్టాద్వైత సిద్ధాంతములను కాదని తెలిపి **త్రైతసిద్ధాంతమును** ప్రతిపాదించినది. దీనిని చదివితే దైవజ్ఞానమంటే ఏమిటో తెలియును.

ॐ



# ట్విన్ టవర్స్ (9/11) ట్రూత్

(అమెరికన్ టవర్స్ ప్రమాదంలో వాస్తవ రహస్యం)


రచయిత

**ధన్వంతరి** M.Sc

రావణబ్రహ్మ ద్రావిడ బ్రాహ్మణ సంఘం సభ్యుడు

శ్రీకాకుళం జిల్లా


RAVANA BRAHMA DRAVIDA BRAHMANA SANGHAM


ప్రచురించిన వారు

**రావణబ్రహ్మ ద్రావిడ బ్రాహ్మణ సంఘం**

(Regd.No. 309/2015)